# కరీంనగర్ వార్త

సోమవారం 13, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




8వ పేజీలో...

## యాదాద్రి తరహాలోనే కొండగట్టు అంజన్న

# ఆలయ అభివృద్ధి

**ప్రణాళికల రూప కల్పనకు రంగం సిద్ధం చేస్తున్న ఆర్కిటెక్టర్ ఆనంద సాయి**

**సిఎం పర్యటన సన్నహాక సమావేశంలో కలెక్టర్, ఎస్పీ**

మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలోనే పవిత్ర పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఇప్పుడు రాష్ట్రంలోనే ప్రధాన ఆలయాలలో ఒకటిగా చేరబోతుంది. ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ 100 కోట్లు నిధులు మంజూరు చేయగా, ఈనెల 14న సిఎం స్వయాన కొండగట్టుకు రానున్నట్లు సమాచారం అందడంతో కొండగట్టు ఆలయం అభివృద్ధి వైపు చేరుకుని సిఎం రాక సందర్భంగా ఏర్పాట్లు, ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ఈ మేరకు ఆదివారం యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ రూపకర్త ప్రముఖ ఆర్కిటెక్టర్ ఆనంద సాయి కొండగట్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్‌పి ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో కొండగట్టు ఈవో కార్యాలయంలో సిఎం పర్యటన సన్నాహక సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు.

## పేదల బతుకులు నాశనం చేస్తున్న

# బీఆర్ఎస్



కోరుట్ల, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల బతుకులను నాశనం చేస్తు, కుటుంబ పాలన రాజ్యం సాగిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఝున్సీ రోడ్‌లో ప్రజా గోస బీజేపీ- భరోసా కార్నర్ సమావేశంలో భాగంగా బూత్ నెంబర్ 147, 148, 149, 150లోని శక్తి కేంద్రాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం 3కోట్ల ఇండ్లు కట్టించారని, తెలంగాణలో అధికారంలోకి వచ్చాకా పేదలకు పక్క ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజలు అనారోగ్యం పాలైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్‌ద్వారా రూ. 5లక్షల వరకు ఉచితంగా వైద్య అందించడం జరుగుతుందన్నారు.

2 లో..

- కేసీఆర్ కుటుంబ రాజ్యం పాలన సాగిస్తుంది
- రాబోయే ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ జెండా ఎగురవేస్తాం
- ఎంపీ సంజయ్‌కుమార్




16 లో..

# చెత్తపై సమరం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి బయో మైనింగ్ చేయడంతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఉద్దేశ్యంతో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి రోజు పట్టణం నుండి దాదాపు 50 మెట్రిక్ టన్నుల చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతున్నది. ఇందుకు గాను వాహనాల సంఖ్య 17 నుండి 64 వాహనాలను కూడా పెంచారు.

**డంపింగ్ యార్డులో పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్త**

**చెత్తను బయో మైనింగ్‌కై ప్రభుత్వం ఆదేశాలు**

**పట్టణ ప్రజలు సహకరిస్తే జగిత్యాల మున్సిపల్‌కు ఆదాయం**

## ప్రకృతి అందాల మధ్య అద్భుతమైన అర్బన్ పార్క్





2 లో..

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**
చుట్టూ చెట్లు... చల్లటి గాలి... ఆహ్లాకరమైన వాతవరణంలో సహజ సిద్ధంగా ప్రకృతి ఒడిలో ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించడమే లక్ష్యంగా అద్భుతమైన పార్క్ రూపుదిద్దుకుంటోంది.

- ఆహ్లాద కేంద్రంగా రిజర్వ్‌డ్ అటవీ ప్రాంతం
- పచ్చదనం, ఆహ్లాదకర వాతవరణంలో త్వరలో అందుబాటులోకి వస్తుంది
- జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో..
- 50 ఎకరాల్లో నిర్మాణం.. మంత్రి కేటీఆర్ చొరవతో రూపుదిద్దుకుంటున్న పార్క్

# పేదల బతుకులు నాశనం చేస్తున్న బీఆర్ఎస్






**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ ప్రాంత వాసులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఫీజులు కట్టే పరిస్థితుల్లో లేరని, ఉచితంగా నాణ్యమైన విద్య అందించే బాధ్యతని బీజేపీదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఫసల్ భీమా యోజన పథకం ద్వారా రైతులకు ఆర్థికంగా సహాయం అందిస్తామన్నారు. రాష్ట్ర పాలనలో జరుగుతున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా గాలికి వదిలేసి పీయం మోదీపై విమర్శలు చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాంలో



కల్వకుంట్ల కవిత వంద కోట్లతో దందాలు చేస్తు విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారన్నారు. నిరుద్యోగుల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఆ నోటిఫికేషన్‌పై కేసులు వేస్తూ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో కరెంట్ బిల్లు వసూలు చేసే దమ్ము లేకుండా తెలంగాణ పేద ప్రజలపై ఏసీడీ చార్జీల పేర భారం మోపుతుందన్నారు. అర్హత ఉన్న అధికారులను కలెక్టర్‌గా కాకుండా అనర్హత ఉన్నవారికి, బీఆర్ఎస్‌కు చెంచాగిరి చేస్తున్న వారికి కలెక్టర్‌లుగా నియమించారన్నారు. గతంలో ఎన్నో పార్టీలకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారని, ఇప్పుడు ఒక్కసారి బీజేపీకి ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీసులకు ప్రమోషన్‌లు లేవని, ప్రతి ఉద్యోగికి అన్యాయం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఏ సర్వే చేసిన బీజేపీకే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, కార్యకర్తలంతా కష్టపడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ చేస్తున్న అగడాలను గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అఖండ మెజార్టీతో తెలంగాణలో అధికారంలోకి రాబోతున్నాయన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ తుల ఉమ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, కౌన్సిలర్లు మెలుమూరి అలేఖ్యరాజమురళి, పెండెం గణేష్, మాడవేని నరేష్, దాసరి సునీతరాజశేఖర్, పోతుగంటి శ్రీనివాస్‌లతో పాటూ బూత్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి అందాల మధ్య అద్భుతమైన అర్బన్ పార్క్

**మొదటి పేజీ తరువాయి...**

రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్య తీవ్రత, జీవనశైలి మార్పులతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు మానసిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటి నుంచి ఉపశమనం కలిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం అర్బన్ పార్క్ ( పట్టణ ఉద్యానవనాలు)లకు శ్రీకారం చుట్టింది. ఇందులో బాగంగా సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల అటవీ రేంజ్ పరిధిలో పోతిరెడ్డిపల్లె రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ అత్యద్భుత అర్బన్ పార్క్ ఆహ్లాదకరంగా తీర్దిదిద్దుతున్నారు. మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరవతో పార్క్ రూపుదిద్దుకుంటుంది. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలోని వెంకటాపూర్, హరిదాస్‌నగర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా పార్క్ తయారు చేశారు. సుమారు 50 ఎకరాల్లో ఏర్పాటు చేస్తోన్న ఈ అర్బన్ పార్క్ త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు పనులు చివరి దశకు చేరుకున్నాయి. సువిశాలమైన అటవీ ప్రాంతం, పక్షుల కిలకిలరాగాలు..నలువైపులా నీటి కుంటలు, కండ్ల ముందరే ఎగురుతున్న నెమళ్లు, ఇలా ప్రకృతి అందాల మధ్య అద్భుతమైన పార్క్ త్వరలో ప్రారంబానికి సిద్దం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన జీవనం అందించడమే లక్ష్యంగా నిర్మిస్తున్న ఈ పార్క్‌లో యోగ కేంద్రం, ప్రధాన ముఖ ద్వారం పూర్తయింది. పార్క్‌లో వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్‌లు, ద్యానవనాలు, పిల్లల ఆట స్థలాలు, అడ్వెంచర్ గేమ్స్, పుడ్ కోర్టులు, పిక్నిక్ ఏరియా, పంచతత్వ పాత్, ఏ టూ జడ్ అల్ఫాబెటిక్ గార్డెన్, బటర్ ఫ్లై గార్డెన్‌తో పాటు మరిన్ని వసతులతో పార్క్ నిర్మాణం పూర్తి కావస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి చక్కటి వాతవరణంలో గడిపేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చివరి దశకు పనులు చేరుకున్నాయి. త్వరలో పార్క్ ప్రారంబం కానుంది.





## బొడ్రాయి గ్రామదేవతకు ఎంపి కవిత పూజలు

### బోనం చెల్లించిన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి

### ఘనంగా బొడ్రాయి తిరుగువారం వేడుకలు



**మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:**
గతవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కన్నులపండుగగా భక్తిశ్రద్ధలతో జరిగిన బొడ్రాయి గ్రామదేవత విగ్రహపునప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఆదివారం తిరుగువారాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత బొడ్రాయి గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సతీమణి పాల్వాయి సౌజన్యలతో కలసి భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్‌పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో రైతులకు గుండెకోత

### చేతికి వచ్చిన పంట ఎండి పోతుంది ..

### రైతులకు 24 గంటల కరెంటు ఏమైంది కేసిఆర్

### రేపటి కిసాన్ కాంగ్రెస్ సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలి

### కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు రూరల్, ప్రభాతవార్త :**
ములుగు మండలం రామచంద్రపూర్ గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ .. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక మోడు వారితే ఆ రైతన్నల మనోవేదన వర్ణనాతీతంగా ఉంటుందని, తెలంగాణలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలో చేసే పనుల కంటే కేసిఆర్ చెప్పే గొప్పలే ఎక్కువగా ఉంటాయని, ఈ కరెంటు కోతలు 24 గంటల విద్యుత్ విషయంలో మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో రూ.16 వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. పంటలు పండే సమయంలో కరెంటు కట్ చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. నాణ్యమైన కరెంటు అందించి రైతులను ఆదుకోవాలని, రేపు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలిరావాలని సీతక్క ప్రజలకు, రైతులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అద్యక్షుడు ఎం.డీ.ఛాంద్‌పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కరివేద రాజీరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మూల రవీందర్, సాదం సాంబయ్య, హట్కర్ స్వామి, పోరిక ప్రమీల, వేములపల్లి స్వామి, గుగులోత్ కరణ్‌సింగ్, కాసుల వెంకటేశ్వర్లు, గూడూరు లలితవీరారెడ్డి, రాయికంటి కుమారస్వామి, అజ్మీరా మోహన్, బేతి రాజిరెడ్డి, కడికొండ శ్రవణ్, గొర్రె సుధాకర్, కోరుకొప్పుల గోపాలస్వామి, అజ్మీరా జగ్గు, బొద్దుల మార్కొండేయ, రుద్రాదపు ప్రభాకర్, వెంకటేశ్వర్లు,గవస్కర్, సాధం వెంకన్న, భూక్యా విలేందర్, నంద రవి, క్రాంతి, తుమ్మ జయరెడ్డి, కత్రోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి (ప్రభాతవార్త): మండలంలోని మన ఊరు మన బడి సిసి రోడ్ల ఇతర అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ పూర్తైన పనులను వేగంగా రికార్డు చేసి ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. మండలంలో దోమల మందు పిచికారి చేయించి విష జ్వరాలు అరికట్టేలా సర్పంచ్‌లు మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సభలో పలు విషయాలపై ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. మండలంలోని సర్వసభ్య సమావేశంలో సభ్యులు మండలంలోని పలు




సమస్యలు ప్రస్తావించడంతో సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. రైతుబందు అరకొరగా కొంతమందికి మాత్రమే ఇచ్చారని, డ్రిప్ స్ప్రింక్లర్ యూనిట్లు ఎందుకు కేటాయించడం లేదని, మహిళా సంఘాల్లో అర్హత ఉన్న మహిళలకు రెండు లక్షల రుణ సహాయం చేసే అవకాశం ఉన్న మహిళా సంఘాల అధికారులు ఎందుకు శ్రద్ధ వహించి రుణవితరణ చేయడం లేదని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి ప్రశ్నించారు. అసరా పెన్షన్ పొందుతున్న భర్త చనిపోయిన మహిళలకు, వితంతు పెన్షన్లు వెంటనే ఇస్తున్నమని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం కొర్రిలు వేస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నదని గుమ్లాపూర్ రాగంపేట ఎంపిటిసిలు బత్తుల లక్ష్మీనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డిలు ధ్వజమెత్తారు. పలు అంశాలపై సభ్యులు పలు తీర్మానాలు చేశారు. పలు అభివృద్ధి పనులు చేయాలని ఈ సమావేశంలో తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఇనుకొండ స్వరూపరాణి, పంచాయితి రాజ్ డిఇ, ఏఇ, సర్పంచ్‌లు కొత్తపల్లి రామకృష్ణ, పెద్దిశంకర్, ఎంపిటిసి సభ్యులు, కూకట్ల తిరుపతి, కట్టకోల తార, వైద్య, విద్య, విద్యుత్ మిషన్ భగీరథ, పశు సంవర్ధక తదితర మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది నారోత్తం రెడ్డి, హరికృష్ణ, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కన్వీనర్‌గా వడ్లూరి సుధాకర్



చొప్పదండి (ప్రభాతవార్త): జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితిచొప్పదండి మండల శాఖకన్వీనర్‌గాపట్టణానికి చెందిన వడ్లూరి సుధాకర్‌ను నియామకం చేశారు. ఈ మేరకు జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి వడ్లూరి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



హుజూరాబాద్, (ప్రభాతవార్త): పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన సబ్బని వరుణ్‌రాజ్ (28) అనే యువకుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సబ్బని శ్రీమతి - రాజేందర్‌ల రెండవ కుమారుడు వరణ్‌రాజ్‌కు సుమారు 11 గంటల సమయంలో గుండెపోటుతో ఇంట్లోనే మృతి చెందినట్లు తెలిపారు.

## వీణవంకలో బిఆర్ఎస్ నేతల సంబరాలు

వీణవంక, (ప్రభాత వార్త):



సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి శనివారం విప్‌గా నియమించడంతో ఆదివారం వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో కౌశిక్ ను మనమంతా ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల జిల్లా సంఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచులు బండారి ముత్తయ్య, సారయ్య, కోమల్ రెడ్డి, మర్రి వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, జిల్లా రెడ్డి సంఘం నాయకుడు నల్ల కొండాల్ రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పూల్ల దేవయ్య, కార్యదర్శి రాజ్ కుమార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గీత పూర్వ విద్యార్థుల సమావేశం

చొప్పదండి (ప్రభాతవార్త):





పట్టణంలోని గీతా విద్యాలయం ఉన్నతపాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 1995-96 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని అప్పుడు వారికి చదువు బోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎందరో ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ పాఠశాల పనిచేస్తుందని ఈ పూర్వ విద్యార్థులను చూస్తే ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు సిరిపురం ఆనందం, జమ్మికుంట తహసీల్దార్ రాజేశ్వరి, కరీంనగర్ పోస్టుమాస్టర్ అనుమల్ల రాంచంద్రం, దండేక్రిష్ణ, శ్రీదర్, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

మల్యాల, (ప్రభాత వార్త): మల్యాల మండల కేంద్రంకు చెందిన పిఎంపి శంకర్ కూతురు వివాహం ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్‌లో జరగగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, నాయకులు రవీందర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, బొట్ల ప్రసాద్, శ్రావణ్ రెడ్డి, ఎంపిటిసి రాచర్ల రమేష్, గుండేటి గంగారాంతో పాటు పలువురు బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్, విప్‌లను కలిసిన ఎంపిపి

వీణవంక, (ప్రభాత వార్త):



తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ శనివారం ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కు చీఫ్ విప్‌గా, విప్‌గా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌లను నియమించడంతో ఆదివారం వారి వారి నివాసాల్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు



### విద్యుత్ షాకుతో బర్రె మృతి

రామగిరి,ఫిబ్రవరి12,(ప్రభాతవార్త): మండలంలోని కల్వచర్ల (గోకుల్‌నగర్) గ్రామంకు ఒర్రె హరీష్‌కు చెందిన బర్రె విద్యుత్‌ఘాతంతో ఆదివారం మృతి మరణించింది. బాధితుడు తెలిపిన వివరాల్లోకి వెళ్ళితే రోజులాగే శనివారం రాత్రి ఇంటి దగ్గర గల షెడ్డులో మేతవేసి కట్టి వేయడం జరిగిందని తెలిపారు.



ఈక్రమంలో ఆషెడ్డులో ఏర్పాటు చేసిన లైట్ విద్యుత్ తీగకు రాత్రి బర్రె తగిలి మృతి చెంది వుంటుందన్నారు. ఈక్రమంలో ఆదివారం బర్రె మృతిని చూసిన బాధితుడు బోరున విలపించాడు. మరణించిన గేదె విలువ సుమారుగా రూ.60వేలు వుంటుందని గ్రామంలోని రైతులు, స్థానికులు, గ్రామ సర్పంచ్ గంట పద్మ అన్నారు. ఈక్రమంలో ప్రభుత్వపరంగా బాధితున్ని ఆర్ధికంగా ఆదుకోవాలని కోరారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న జెడ్పీ చైర్మెన్

రామగిరి,ఫిబ్రవరి12,(ప్రభాతవార్త):



మండలంలోని బేగంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహంను గ్రామస్తులు ఆదివారం ప్రతిష్టాపన చేశారు. ఈక్రమంలో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్-శైలజ (మంథని మునిపాల్ చైర్మెన్)దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. గ్రామంలోని ప్రజలదరు సుఖ:సంతోషాలతో ఉండాలని అదే విధంగా పాడిపంటలు సంమృద్దిగా పండాలని వేడుకున్నారు. అదే విధంగా రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్క దర్శించుకొని ప్రత్యేకపూజలను చేశారు. ఈకార్యక్రమంలో వారి వెంట గ్రామ సర్పంచ్ బుర్ర పద్మ, తదితరులు నాయకులున్నారు.

## ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హుజూరాబాద్ నాయకులు

హుజూరాబాద్, (ప్రభాతవార్త):



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎంపిపి రాణి - సురేందర్‌రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి, ఇల్లంతకుంట ఎంపిపి పావని వెంకటేష్ , జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,బిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, కౌన్సిలర్లు దిలీప్, వీరన్న తదితరులు ఉన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వేములవాడ, (ప్రభాతవార్త): ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘన వేములవాడలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని మార్కెట్ ఏరియాలో నివసిస్తున్న కవ్వాల విక్రమ్(35) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు కవ్వాల సుమన్ దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ముప్పిడి రాజమ్మ-కిష్టయ్యల స్మారకార్థం నాగేపల్లిలో ఉచిత వైద్య శిబిరం



రామగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

మండలంలోని నాగేపల్లి గ్రామంకు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాల్లో గ్రామా ప్రజలకు ఉచితంగా వైద్యాసేవలందించి తగు మందులను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే నాగేపల్లి గ్రామంకు చెందని ముప్పిడి రాజమ్మ-కిష్టయ్యల జ్ఞాపకార్థం వారి మనుమడు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్ కష్టపడి వైద్యవిద్యాను అభ్యాసించి వైద్యా వృతిలో కొనసాగుతున్నాడు. ఈక్రమంలో వారి తాత, నానమ్మల గుర్తుగా గ్రామంకు ఏదైనా చేయాలనే గొప్ప ఆలోచనను వారి తండ్రికి వివరించారు. ఈక్రమంలో తన ఆలచన గ్రామంలోని ప్రజల అవసరం తీర్చేలా ఉండాలనే తండ్రి ముప్పిడి శంకర్ సూచనలతో కియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరంను నిర్వహించారు. ఈక్రమంలో గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేస్తున్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై గ్రామస్తులు శిబిరంకు తరలివచ్చారు. ఈక్రమంలో ఈశిబిరంలో పాల్గోన్న దంత, ఛాతి, గొంతు, స్త్రీ ప్రసూతి, తదితర సంబంధిత వైద్యాధికారులు తగు పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. అలాగే శిబిరంకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామా సర్పంచ్ కొండవేన ఓదేలు ఏర్పాట్ల పరీక్షించారు. అంతకముందు ఈ శిబిరంను ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, జెడ్పీటీసీ మ్యాదర బోయిన శారధలు సందర్శించి శిబిరం నిర్వహిస్తున్న ముప్పిడి అనిల్‌కుమర్‌ను అభినందించారు. ఈఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ముప్పిడి గ్రీష్మిక, పుల్లెల కీర్తన, పుల్లెల రాంజేంద్ర ప్రసాద్, తదితర వైద్యులు పాల్గోన్ని గ్రామా ్రజలకు సేవలందించారు. ఈగొప్ప ఆలోచనతో ముం దుకు వచ్చి ఉచితంగా వైద్యసేవలందిచడంకు కృషి చేసిన నాగేపల్లి గ్రామంకు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో అందని ద్రాక్షలా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్

### -- తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే ఉచిత విద్యుత్ అందని ద్రాక్షల మారిందని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటిలాగే డిసెంబర్, జనవరి మొదటి వారంలో నాట్లు వేయడం జరిగిందని, రైతాంగానికి వాతావరణం అనూకూలించక మొగి పురుగు వచ్చి చాలా ఇబ్బందులు పడుతూ పురుగు మందులు ఫర్టిలైజర్ పెట్టుబడి రెట్టింపు అయిందన్నారు. ఇప్పుడిప్పుడే పొలాలు కోలుకున్నాయని సంతోషపడే తరుణంలో రైతాంగం పై మరొక పిడుగు, కరెంటు కోత మొదలైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతుంది కానీ నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు అసలు కరెంటు ఎప్పుడు వేస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి ఉందని, రైతాంగం విద్యుత్ అధికారులను అడుగుతే అసలు మాకే తెలియదు. కరెంట్ వచ్చినప్పుడే ఇస్తామని చెప్పడం జరుగుతుందని అన్నారు. నేడు పంట పొలాలు పొట్ట దశకు వచ్చి ఉన్నాయని కరెంటు కోతలతోటి పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే రాష్ట్ర సిఎం కేసీఆర్ స్పందించి రైతాంగానికి నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవలని కోరారు.

## సిఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర విప్‌గా నియమించిన తెలంగాణ సిఎం కేసీఆర్ కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సిఎం కేసీఆర్ ను మర్యాద పూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించిన సిఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదే విధంగా తన నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ ను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించిన జాతీయ కళారత్న అవార్డు గ్రహీత ప్రభు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రెస్‌క్లబ్ టియుడబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షులుగా నర్సిని



శ్రీనివాస్ ఏకగ్రీవంగా నాలుగు సార్లు ఎన్నికైన విషయం తెలిసింది. ప్రధాన కార్యదర్శిగా దూలం ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ కళారత్న అవార్డు గ్రహీత ప్రభాకర్ ( ప్రభు ) ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సిని శ్రీనివాస్, దూలం అంజిలను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నర్సిని శ్రీనివాస్ ఇన్నాళ్లు పాటు పడుతూ వచ్చాడని, ఇప్పుడు కూడా నూతన కార్యవర్గం జర్నలిస్టులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎండి. నసీరోద్దిన్, ఎండి. రియాజుద్దిన్ బాబా, మధు, సంపత్, డాక్టర్ రాజేశ్వర్ రావు, రాచపల్లి శ్రీనివాస్ (సియం) పాల్గొన్నారు.

## బండ ప్రకాష్, పాడి కౌశిక్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట ఎంపిపిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, హైదరాబాద్ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## తైక్వాండోలో కోరుట్ల యువకుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన తైక్వాండోల కలర్ బెల్ట్ ఆఫ్ గ్రేడింగ్ టెస్ట్‌లో కోరుట్ల యువకులు కొక్కుల రాజేష్ మార్షల్ ఆర్ట్స్‌లో రెడ్ వన్ బెల్ట్‌ని సాధించారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సంతోష్ బెల్ట్‌ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంగారావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంతోష్, కోరుట్ల మాస్టర్ నావనంది రమేష్, విజయ్‌లు పాల్గొన్నారు.

## బాలయ్యపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా గోదరి సంతోష్ నియామకం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటిని మండల అధ్యక్షుడు పారునంది జలపతి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోదరి సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గౌరవ అధ్యక్ష, సలహాదారులుగా దుర్గం హరీష్, కార్యదర్శులుగా కామేడి రమేష్, గోదారి సతీష్, కోశాధికారిగా గోలి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దుర్గం అక్షయ్ కుమార్, గోలి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా దుర్గం కృష్ణయ్య, జాడి శ్రీనివాస్, దుర్గం ఓదయ్య, దుర్గం శ్రీహరి, దుర్గం రాజమౌళి, కామేర అభిషేక్, కామేర చంద్రం తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి కోయడ మురళి, నియోజకవర్గం అధ్యక్షులు గంగిపల్లి సంపత్, మండల సలహాదారులు దుర్గం రాజమల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, రోడ్డ రమేష్, ప్రచార కార్యదర్శి ఆలవాల సంపత్, కవ్వంపల్లి సంపత్, గోదారి కనుకయ్య, గ్రామానికి చెందిన పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసన మండలిలో ఆదివారం డిప్యూటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ సీకారోత్సవ వ ం వ ారో త్స వ ం లో ముదిరాజ్ వసంఘం రామగుండం అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు. ప్రమాణీ స్వీకారోత్సవం అనంతరం రామగుండం నియోజక వర్గ ముదిరాజ్ సంఘం పక్షాన వారు ఆయనను హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సదర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో ముదిరాజ్ సంగం గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ సాగంటి శంకర్, ఎంపిటిసి మస్కం శ్రీనివాస్, సర్పంచ్ బాదరవేన స్వామి, ఉపాధ్యక్షులు దండు రవీందర్, రాగం గంగాధర్, రాష్ట్ర నాయకులు జగదీష్, శ్రీనివాస్, నాయకులు మధూకర్, మధు తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## గుండేటి రాజుకు జాతీయ సేవా పురస్కారం-2023

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లాకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు కళా,సాహిత్యం,సామాజిక సేవా రంగంలో చేస్తున్న విశేష కృషికి గాను అంజలి మీడియా ఫౌండేషన్ కరీంనగర్ 2023 సంవత్స రంగాను జాతీయ సేవా పురస్కారాన్ని ప్రకటించినట్లు కో ఆర్డినేటర్ కవి పసుల రవి కుమార్ తెలిపారు. ఈ అవార్డు పట్ల జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్, పాత్రికే యులు టి.వి సూర్యం,సిరిసిల్ల శ్రీనివాస్, కవ యిత్రలు మద్దెల సరోజన,అయిత అనిత,వంగ గీతారెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్,ఓదెల గంగాధర్,డా.శ్యామ్ సుందర్,బోనగిరి దేవయ్య,తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## తెలిపిన ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని నల్లగుట్ట,రాపల్లి, ఇశ్రాజుపల్లి, శెకల్ల గ్రామాల మీదుగా ధర్మపురి వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలావస్థలో ఉండి రోడ్డుకు ఇరువైపులా గుంతలు పడడంతో వాహన దారులు ప్రయాణించాలంటే భయ పడుతున్న క్రమంలో తక్షణమే స్పందించి రహదారి మరమ్మత్తులు చేయించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఎమ్మార్పీఎస్ టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ భానుప్రసాద్ నియామకం పట్ల హర్షం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



తెలంగాణ శాసనమండలి చీఫ్ విఫ్‌గా కరీంనరగ్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావును నియమించడం పట్ల కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య హర్షం వ్యక్తం చేస్తు సంబరాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీగా భానుప్రసాద్‌రావు మూడుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికై ఉమ్మడి కరీంనరగ్ జిల్లాకు ఎన్నో సేవలు అందించారన్నారు. భానుప్రసాద్ సేవలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ శాసనమండలి చీఫ్ వీఫ్‌గా నియమించిందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుణాకర్,తూండ్ల రాజయ్య, చంద్రశేఖర్,వేణు తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన మద్దెల మొండి అనే నిరుపేద కుటుంబానికి ఆదివారం శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సుంకరి తిరుపతి, గ్రూపు సభ్యులు సోతుకు బాలకృష్ణ, పొన్న స్రవంతి, మల్లేష్, కేదారి, పత్తి మల్లేష్, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ప్రజా గోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమం

### - కేంద్రం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో మండల అధ్యక్షుడు సురువు వెంకట్, శక్తి కేంద్రం ఇంచార్జి మంచికట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాగోస స్ట్రీట్ కార్నర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి గంగాడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో నిర్మించినటువంటి సిసి రోడ్లు రైతు వేదికలు వైకుంఠ ధామాలు లాంటి అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని ప్రజలకు తెలిపారు. కరోనా విపత్తు సమయంలో పేదలు ఎవరూ ఆకలితో అలమటించవద్దని మూడేళ్లగా పేదలకు ఉచితంగా నెలకు తలా 5 కిలోల బియ్యం అందజేస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, బూత్ అధ్యక్షులు వేముల కిషన్, శేఖర్, మండల ప్రధాన కార్యదర్శిలు సందేవేని రాజు యాదవ్, అమరగొండ రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోలా ఆంజనేయులు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, మహిళా మోర్చా కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్లు పెంచేంత వరకు బిఎస్‌పి పోరాటం కొనసాగిస్తుంది

### - జిల్లా ఇన్‌ఛార్జి మొలుమూరి చంద్రశేఖర్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



బిసిల రిజర్వేషన్లు పెంచేంత వరకు బిఎస్‌పి పోరాటం కొనసాగిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మొలుమూరి చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన 18వ రోజు రిలే నిరాహార దీక్షకు ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడారు. ముందుగా గుడికందుల రమేష్ పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని, బిసిలకు రిజర్వేషన్లు పెంచేంత వరకు బిఎస్‌పి పోరాటాన్ని కొనసాగిస్తుందని, బిసిలకు రాజ్యాధికారం వచ్చేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రానున్న రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు పెంచుతుందని, అదేవిధంగా 52శాతం ఉన్న బిసిలకు 70 అసెంబ్లీ సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బిఎస్‌పి అని అన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి అసెంబ్లీ మహిళ్ళా కన్వీనర్ రామిళ్ల శారద, కల్వల శోభ, కాల్వ శ్రీ రాంపూర్ మండల కన్వీనర్ ఆముదాల అరుణ, బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, ఎండి.సాదిక్, దాసరి సతీష్, చెప్యాల పరుశరాం, అజయ్, శ్రీధర్, బాబా తదితరులున్నారు.

## బండపల్లిలో ఘనంగా శివార్చన

### - శివనామస్మరణతో మార్మోగిన బండపల్లి

*చందుర్తి, ప్రభాతవార్త :*



చందుర్తి మండలం బండపల్లి గ్రామం శివనామ స్మరణతో మార్మోగింది. గ్రామానికి చెందిన శివ భక్తుడు మ్యాకల రాజు-లత, నర్సయ్య-మల్లవ్వ దంపతులు గ్రామంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శివార్చన, ప్రత్యేక పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున శివస్వాములు పూజా, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. శివనామ స్మరణతో గ్రామం మార్మోగింది. పూజా కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, జడ్పీటీసీ నాగం కుమార్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్, నాయకులు న్యాత జార్జ, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గంప పవన్, మ్యాకల మహిపాల్, డాక్టర్ సత్తన్న, అంబాల శ్రీకాంత్, శివ స్వాములు బైరగోని రమేష్, పిట్టల బాబు, సంతపురి బాలు, శ్రీనివాస్, రాము, హోటల్ రాజు, గోపితో పాటు పెద్ద ఎత్తున శివస్వాములు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సుకన్య స్పెషల్ డ్రైవ్‌కు చక్కటి స్పందన

### - ఇన్‌ఛార్జి పోస్టల్ ఎస్పీ వెంకటేశ్వర్లు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



ప్రతి ఇంటిలో పదేళ్ల లోపు ఉండే అమ్మాయిల పేరిట సుకన్య ఖాతాలు తెరవాలనే లక్ష్యంతో పెద్దపల్లి డివిజన్ వ్యాప్తంగా గురు, శుక్రవారం రెండు రోజుల పాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పెద్దపల్లి డివిజన్ ఇన్‌ఛార్జి పోస్టల్ సూపరింటెండెంట్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. భారత తపాలా శాఖ అమృత్ పెక్స్ ప్లస్ 2023 సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరడం కార్యక్రమంలో భాగంగా గురు, శుక్ర వారాలు స్పెషల్ మేళాలు ఏర్పాటు చేయగా, రికార్డు స్థాయిలో 2వేలకు పైగా అమ్మాయిలకు సుకన్య ఖాతాలు తెరవడం జరిగిందని వివరించారు. ఇంకా సుకన్య ఖాతాలు తెరవని తల్లిదండ్రులు మీ పిల్లల బంగారు భవిష్యత్ గురించి ఆలోచన చేసి సుకన్య ఖాతాలు ఓపెన్ చేసుకోవాలని కోరారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సుకన్య ఖాతాల మేళాలకు సహకరించి విజయవంతం చేసిన బాలికల తల్లిదండ్రులకు, ప్రజాప్రతినిధులకు, విశేష ప్రచారం కల్పించిన ప్రింట్ అండ్ మీడియాకు, పోస్టల్ సిబ్బందికి పోస్టల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి

### - భయాందోళనలో గ్రామస్తులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లెలో ములిగే ఎల్లయ్య అనే రైతుకు చెందిన లేగదూడపై ఆదివారం చిరుత దాడిచేసి చంపింది. గ్రామంలో షెడ్డులో కట్టేసిన లేగ దూడపై చిరుత దాడిచేసి చంపి తిన్నది. పులి సంచరించిన పాద ముద్రలు గ్రామస్తులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత దాడితో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత నుండి ప్రజలకు ఎలాంటి హాని తలెత్తకముందే అధికారులు చిరుతను గుర్తించి బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చిన్ననాటి మిత్రుల ఆత్మీయ కలయిక

*చందుర్తి, ప్రభాతవార్త :*

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్యలు నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లో అకస్మాత్తుగా కలుసుకున్నారు. చందుర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు పొద్దుపొడుపు లింగారెడ్డి కుమారుడి వివాహ వేడుకలు నిజామాబాద్ జిల్లా ధర ్పల్లి మండల కేంద్రంలో ఆదివారం జరుగగా వివాహ వేడుకలకు వెళ్తున్న పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్యలు ఒకరికొకరు కలిసి అలైబలై తీసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఇద్దరు నాయకులు కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపీ జువ్వాడి చొక్కారావు శిష్యులు. ఇద్దరు కలిసి కాంగ్రెస్ పార్టీలో చాలా రోజులు పనిచేశారు. ప్రస్తుతం చిలుక పెంటయ్య బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీలు వేరైనప్పటికీ పాత స్నేహితులు కావడంతో ఒకరినొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

మెటుపల్లి వార్త

# అసెంబ్లీని ముట్టడించిన రైతు ఐక్యవేదిక నాయకుల అరెస్ట్

## -తోపులాట, తీవ్ర ఉద్రిక్తత

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్దరణ చేస్తూ సిఎం కెసిఆర్ వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో పోలీసులకు, రైతు నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగి తీవ్ర ఉద్రిక్తత దారితీసింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపు వెళ్ళేందుకు ప్రయత్నించగా అసెంబ్లీ సమీపంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం తెలంగాణ రైతు ఐక్యవేదిక నాయకులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఉన్న ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమ అయిన మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీని ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే పోలీసులు అక్రమంగా అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరహార దీక్షలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఎన్నో నిరసన కార్యక్రమాలను చేపట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. చెరుకు రైతులు ప్రస్తుతం పంటను 150కి.మీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి తరలించడం ద్వారా రవాణా ఖర్చు భారంగా మారడంతో పాటు టన్నుకు రూ.800 ఖర్చుల భారం మీద పడడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిఎం కెసిఆర్ తక్షణమే స్పందించి మూసివేసిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు గురిజల రాజరెడ్డి, రైతు ఐక్య వేదిక నాయకులు న్యావనంది లింబారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని చేతన సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు 52మందికి ఆది వారం కార్యాలయ ఆవ రణలో సర్టిఫికేట్‌లను ఆది వారం అందజేశారు. కాగా జగిత్యాల జిల్లా, నిర్మల్ జిల్లాలకు చెందిన 52 మంది మహిళలు హాజర య్యారు. ఈ మేరకు సంస్థ రిజినల్ కో ఆర్డినేటర్ చిట్యాల నవకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు కోట శివకుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని అలాగే ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్ వైజర్ ఎ.భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తా లేని పట్టణ ప్రగతి, కంపు కొడుతున్న పట్టణం!

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి పత్తా లేకుండా పోయింది. కార్యక్రమాలు నిర్వహించిన సమయంలో మాత్రం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆర్భాటంగా కార్యక్ర మాలు నిర్వహించి ఆ తర్వాత బాధ్యతలు విస్మరిస్తుండడంతో పట్టణంలోని వార్డులు కంపు కొడుతున్నాయి. పట్టణంలోని రోడ్లపై మురుగు నీరు ప్రవహించి కాలినడకన కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని రోడ్లపై మురుగునీరు పారుతోంది. మురుగునీరు రోడ్డు మీద పారుతూ ఉండటంతో సంబంధితాధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**ఎవరూ పట్టించుకోవడం లేదు : దోమకొండ రమేష్**

పట్టణంలోని వెంకట్రావుపేట్‌కు వెళ్ళే దారిలో రోడ్డుపై మురుగు నీరు ప్రవహించి దుర్గంధం వెదజల్లుతూ ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదు. రోడ్డు అంతా మురికి నీరు ప్రవహించి రోడ్డు మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. పట్టణ ప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలి

## వైభవంగా 'మల్లన్న' బోనాల పండుగ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా 'మల్లన్న' బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యాదవ, కుర్మ సంఘం సభ్యులు ఒగ్గు డోలు వాయిద్యాలు, శివ సత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళి...మల్లికార్జున స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఆలయ కమిటి అధ్యక్షుడు చౌట్‌పల్లి మల్లేష్‌యాదవ్, సభ్యులు చౌట్‌పల్లి గంగరాజం, బండి నర్సయ్య, లక్కం మహిపాల్, బండ శ్రీనివాస్, లక్కం రాజు,పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు రుద్ర రాంప్రసాద్‌కు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, జనహృదయ నేత, రక్త ప్రదాత రుద్ర రాంప్రసాద్‌కు గల్ఫ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గల్ఫ్ నేతలు ఆదివారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గల్ఫ్ నేతలు రాంప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి గ్రామాల్లోని పలు సమస్యలను వివరించారు. కాగా గ్రామాల్లోని పలు ఆలయాలకు తమ వంతు సహాయ సహకారం అందిస్తామని రాంప్రసాద్‌కు గల్ఫ్ నేతలు తెలిపారు. ఈమేరకు రుద్ర రాంప్రసాద్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలకు స్పందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కట్కూం రవి, వంశీ, వి.వి.రావుపేటగల్ఫ్ పెనుకుల ఆశోక్, నవీన్, మల్లేస్, గోవర్ధన్, యాదవ ప్రవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తెలు, మట్టెలు విరాళంగా అందజేసిన కొండస్వాని దేవస్థాన కమిటి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మండలంలోని కొండస్వామి దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పోడేటి రాజేష్-మహిమల వివాహానికి పుస్తెలు, మట్టెలను విరాళంగా కమిటి సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండస్వామి దేవస్థాన కమిటి సభ్యులు లక్క చిన్నయ్య, పల్లికొండ గంగనర్సయ్య, అన్నారపు మూతన, బెదురు శేఖర్, విడిసి సభ్యులు గణేష్, అంజనేయులు, భోజన, మాజీ ఎంపిటిసి జగన్‌గౌడ్, గొర్రె పుష్ప, గంగారెడ్డిలు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా ముత్యం లచ్చయ్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన ముత్యం లచ్చయ్యను తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా నియ మించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లచ్చయ్య మాట్లా డుతూ తెలంగాణలో ముదిరాజులు ఐక్యంగా ఉండి జనాభా ప్రాతిపదికన రాజకీ య పార్టీలు సీట్లు కేటాయించేలా ఉద్యమం చేపట్టాలన్నారు. నాపై నమ్మకంతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షునిగా నియామకం చేసిన ముదిరాజ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజులపై జరుగుతున్న అన్యాయాలపై గ్రామ గ్రామాన ముదిరాజులను ఐక్యం చేస్తూ తమ హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు.

## ఛలో వర్షకొండ పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఈనెల 19న ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో జరగనున్న ఛత్రపతి సాహు మహారాజ్ విగ్రహావిష్కరణకు సంబంధించిన ఛలో వర్షకొండ పోస్టర్‌ను మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోడ ప్రశాంత్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు మల్లాపూర్ మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోడ ప్రశాంత్ మాట్లాడుతూ బహుజనుల చక్రవర్తి, రిజర్వేషన్ల పితామాహుడు ఛత్రపతి సాహు మారాజు విగ్రహావిష్కరణకు అంబేడ్కర్ పూలే వాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గుజరి ప్రకాష్, మల్లాపూర్ సెక్టార్ కమిటి అధ్యక్షుడు సుద్దపల్లి రంజిత్, బొబ్బిలి గోపి, అంబేద్కర్ సంఘాల నాయకులు బండారి రమేష్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, కోరుట్ల నరేష్‌లు పాల్గొన్నారు.

## పేదింటి యువతి వివాహానికి ఆర్థిక సాయం అందించిన కేసీఆర్ సేవాదలం లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలోని మల్లారపు రాజయ్య-రాధ ఆర్థిక పరిస్థితిని గురించి స్థానిక నాయకులు వివరించి,వారి కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి మండల జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ ని కోరగా,వెంటనే స్పందించి,స్థానిక సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్ రెడ్డి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అడగగానే స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించిన లక్ష్మణ్ కి పెళ్ళికూతురు,ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,గ్రామ ఉపసర్పంచ్ కత్తెర్ల రాయమల్లు,సేవా దళం నాయకులు మల్లారపు మల్లేష్,శ్రీనివాస్,రామయ్య, మల్లయ్య,శంకరయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మిడ్‌మానేర్ లింక్ కెనాల్ తెగిపోయి రైతులకు ఇబ్బందులు

### ముదిమాణిక్యంలో నిర్మాణం పూర్తి కాకుండానే నీటి విడుదల
### నిర్లక్ష్య ధోరణిలో కాంట్రాక్టర్, పట్టించుకునే వారు లేరంటూ అవేదన



చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం మీదుగా ప్రవహించే మిడ్ మానేర్ కాలువ నిర్మాణ పనుల్లో అన్ని నిర్లక్ష్యపు పనులే అవడంతో రైతులు నిరంతరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముదిమాణిక్యం గ్రామంలో మిడ్ మిడ్ మానేర్ లింక్ కెనాల్ నిర్మాణం పూర్తి కాకుండానే నీటిని విడుదల చేయడంతో సమీప పంట పొలాల్లో వరి నాటు మునిగిపోయిందని రైతులు వరుకోలు బాలరాజు, లోకిని బిక్షపతి, వరుకోలు బుచ్చిరాములు, వరుకోలు అయిలయ్యలు ఆరోపిస్తున్నారు. నిబంధనల మేరకు లింక్ కెనాల్ నిర్మాణం జరగలేదని, కెనాల్‌కు రెండు వైపుల మట్టితో కట్ట పోయలేదని, లేవల్ సరిచేయకుండానే, ఎత్తులు, వంపుల వలన నీరు ముందుకు ప్రవహించకుండా రివర్స్ వెనక్కి రావడంతో తమ వరి నాటు పంట పోలాలు మునిగి పోవడంతో బాటు, పంటకు వేసిన మందులు నీటి పాలైనట్లు రైతులు అవేదన చెందుతున్నారు. ఇట్టి నష్టంపై, నీటి ప్రవాహాన్ని నిలుపుదల చేయటానికి పట్టించుకునే వారు కూడా లేరని ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఏదో తూతూ మంత్రంగా నిర్మాణం పూర్తి చేసి నీటిని వదలడం ఎవరి కోసమో సంబంధిత కాంట్రాక్టర్, ఏఈ, డీఈలు, ప్రజాప్రతినిధులు చెప్పాలని రైతులు కోరుతున్నారు. ఇట్టి లింక్ కెనాల్ నిర్మాణ పనుల పర్యవేక్షణ చేసేవారు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులతో ఆటలు ఆడుతున్నారని అంటున్నారు. లింక్ కెనాల్ వచ్చిందన్న సంతోషం కన్నా బాధలే ఎక్కువగా ఉన్నాయని ముదిమాణిక్యం గ్రామ కొంత మంది రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నష్టం జరిగిన ప్రదేశాన్ని సందర్శించాలని రైతులు కోరుతున్నారు.

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



జీపీ కార్మికుల సమలస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల హక్కుల సాధనకోసం చేపట్టనున్న పాదయాత్ర పోస్టర్‌ను ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలోని భవాని రామలింగేశ్వరాలయంలో జీపీ ఉద్యోగ కార్మికులు ఆవిష్కరించి,సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యం రావు మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేయాలని, జీపీ కార్మికులు రూ.26వేల వేతనాన్ని చెల్లించాలని,ఫీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,జీవో నంబర్ 51ను సవరించి ఉద్యోగ భద్రత కల్పించి,మున్సి పాల్టీల్లో పనిచేస్తున్న కార్మికుల వలె ప్రతి ఆదివారం సెలవుతో పాటు,పండుగ సెలవులు ఏడాదికి 15 సెలవులు ఇవ్వలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. దళిత బంధు,మూడెకరల భూమి వంటి జీపీ కార్మికులకు వర్తింప చేయలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు ఇరుగురాల లచ్చయ్య,కవ్వంపల్లి దేవయ్య,జీపీ కార్మికుల ఓదెలు,కొండయ్యలతో పాటు 35 మంది జీపీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బోయినిపల్లి పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఇటీవల నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు



చిన్నన్న తుమ్మనపల్లి రామారావు కరెంట్ షాక్‌తో మరణించారు. ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వారి నివాసానికి విచ్చేసి సంతాపం తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ రావుల రమేష్, నల్లగొండ గ్రామ సర్పంచ్ ధనమునేని నరసింగ రావు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దొంత వెంకటస్వామి, గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, శీనన్న యువసేన పాల్గొన్నారు.

## పాత్రికేయుల సేవలు వెలకట్టలేనిది

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పాత్రికేయుల సేవలు వెలకట్టలేని జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్యలు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల నూతనంగా ఏర్పడగా జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు,అధికారులకు వరిదిగా ఉంటూ వార్తలను వెలికితీస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్నారు.జర్నలిస్టు సమస్యలను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు, తూండ్ల రాజయ్య,చంద్రశేఖర్‌రెడ్డి,వేణు తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

### -హత్యయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్
### -చందుర్తి సీఐ కిరణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త

శాంతి భద్రతల విషయంతో ఎవరైనా విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు.ఆదివారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్యయత్నం కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరిమడ్ల గ్రామానికి చెందిన గంట పర్శరాములు తన బంధువులతో కోనరావుపేట వైన్స్ పర్మిట్ రూంలో మద్యం సేవిస్తున్నారు. అప్పటికే అదే రూంలో మెర్గు లక్ష్మన్,ముదాం ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు మద్యం సేవిస్తూ, ఇక్కడి ఎందుకు మందు తాగుతున్నారని పర్శరాములును అడిగారు. పర్మిట్ రూం కాబట్టి అందరిలాగే తాగుతున్నామని పర్శరాములు సమాదనం ఇవ్వడంతో కోపోద్రుకులైనా లక్ష్మన్,ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు కలిసి బీరు సీసా, తాళంతో పర్శరాములు దాడికి పాల్పడ్డారు. దీంతో పర్శరాములు అతని బంధువులు అక్కడి నుంచి వెళ్లిపోయి, తమకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆదివారం నిజామాబాద్ కమాన్ వద్ద మెర్గు లక్ష్మన్,ముదాం ప్రసాద్‌లను పట్టుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఆ ఇద్దరి హత్యయత్నం కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించామని, మిగితా ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రమాకాంత్,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మండలి వైస్ చైర్మన్‌ను కలిసిన వైస్ ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను శనివారం మండలి వైస్ చైర్మన్‌ను నియమించడంతో ఆదివారం కేడిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు పింగిళి రమేష్, వీణవంక వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌లు శాసన మండలి సమావేశం వద్ద కలిసి ఆయనను శాలువాతో



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




## వైభవంగా పోచమ్మ బోనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో గౌడకులస్థుల ఆరాధ్యదైవమైన శ్రీరేణుక-ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మతల్లి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాదాపు 130 గౌడ కుటుంబాల నుండి ఇంటికో బోనం చొప్పున మహిళలు బోనాలను తలపై ఎత్తుకుని బైండ్ల పూజారులు డప్పు,చప్పుళ్లతో,దేవుళ్ల వచ్చిన మహిళల పూనకాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా గ్రామం వెలుపల ఉన్న పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి,బోనాలను ఆలయం ఆవరణలో ఉంచి,పోచమ్మ తల్లికి పసుపు,కుంకుమలను సమర్పించి,టెంకాయలను కొట్టి బోనాలను చెల్లించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ నెల 14న ఎల్లమ్మ బోనాలు 15న ఎల్లమ్మ లగ్నపట్నం,16న నాగవెల్లి పట్నం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆ సంఘం అధ్యక్షుడు భూసారపు నర్సయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పూదరి వెంటేశంగౌడ్,రంగు కొమురయ్య గౌడ్, కొయ్యెడ నర్సయ్యగౌడ్,భూసారపు రమేష్‌గౌడ్,బాలుసాని భూమయ్యగౌడ్, పడాల నరేష్‌గౌడ్,లస్మయ్య, గౌడసంఘం నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## నూకపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం నూకపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004 - 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి, భాస్కర్‌రావు, శ్యాంసుందర్, వేణుమాధవ్, ప్రవీణ్‌తో పాటు పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా హుజురాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మ్యాకల గణేష్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



టియుడబ్ల్యూజె (ఐజెయు) కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మ్యాకల గణేష్ ( జమ్మికుంట టీవి 9 రిపోర్టర్) ను శనివారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మ్యాకల గణేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కొయ్యడ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరెడి రవీందర్, జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్, హుజురాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సయ్యద్ మక్సుద్‌తో పాటు తోటి ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలపారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం, ఎమ్మెల్యే బాధ్యత వహించి బాధితులకు న్యాయం చేయాలి

- మిగిలిన డబ్బు వాపస్ చేయాలని దశల వారీ పోరాటం
- దళారుల జాబితా కూడా బయట పెడుతాం
- త్వరలో అన్ని వివరాలతో కరపత్రం విడుదల చేస్తాం
- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత జెవి చలపతి రావు వెల్లడి




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో జరిగిన ఉద్యోగాల కుంభ కోణంలో మోసపోయిన బాధితులకు వారి డబ్బులు వారికి చెల్లించడం కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ దశల వారీగా పోరాటాలు చేస్తుందని, ఆ పార్టీ స్పష్టం చేసింది. ఈ మేరకు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఆర్ఎఫ్‌సిఎల్ లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఇలాంటి చిన్న స్థాయి కాంట్రాక్టు కార్మికులకు ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి అన్యాయం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. కార్మికులు ఉద్యోగం కోసం లక్షల రూపాయలు దళారులకు ఇచ్చిన రూపాయలు ఉద్యోగం లభించని సందర్భంలో తిరిగి వాపస్ చెల్లించడంలో నూటికి నూరు శాతం డబ్బులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా తాము డిమాండ్ చేస్తున్నట్లు ఆయన అంగీకరించారు. అయితే ఇక్కడ డబ్బులు వాపస్ చేసిన దళారులు, సబ్ కాంట్రాక్టర్లు మొండికేయడం బాధ్యత గల రాజకీయ పార్టీల నాయకులు సమయానికి పక్కలకు చూడటం తదితర కారణాల వల్ల పోరాటాలను పూర్తి స్థాయిలో చేయలేకపోయినట్లు ఆయన అభిప్రాయ పడ్డారు.అందులో భాగంగా తాము బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇప్పించేందుకు వ్యూహాత్మకంగానే ఉన్నామని, దశలవారీగా ఈ పోరాటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ దశలో ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం కూడా బాధ్యతలు వహించి వీలైనంత ఎక్కువ మోసపోయిన బాధిత కార్మికులకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే కూడా సబ్ కాంట్రాక్టర్లు, మధ్యవర్తిత్వం వహించి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన వారు కూడా టిఆర్ఎస్ పార్టీ వారే అయినందు వల్ల ఎమ్మెల్యే మరింత బాధ్యతగా డబ్బులు ఒప్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అన్ని రకాల ఒత్తిడిలతో దళారుల నుంచి డబ్బులు వసూలు చేయాలని అన్నారు. అలాగే ఆర్ఎఫ్‌సిఎల్‌లో లోడింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలపై కొంత మంది సబ్ కాంట్రాక్టర్లు, దళారులను ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు వసూళ్లకు పాల్పడి వందల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారు. లక్షల్లో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడటం వారంతా అధికార పార్టీ టిఆర్ఎస్‌కు చెందిన నాయకులేఅత్యధికంగా ఉండటంతో బాధిత నిరుద్యోగులంతా బాట పట్టారు. అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే బాధితులందరికీ డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చి అనేక వాయిదాలతో అసంపూర్ణంగా కొంత మేరకు పంపిణీ చేసి నప్పటికీ మిగతా దళారుల వద్ద ఉన్న డబ్బులు మొత్తం ఇప్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదేనని అన్నారు. కొన్ని పార్టీలు ప్రకటనలు చేస్తున్నారే తప్పా ఎలాంటి కార్య చరణ చేపట్టకుండా ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసం కలిసి ఉద్యమం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కుంభకోణంతో ఎమ్మెల్యే, యాజమాన్యం ఎలాంటి సంబంధం లేనట్లుగా వ్యవహరించడం సరికాదని, ఈ కుంభ కోణానికి యాజమాన్యం, ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించి బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐ.క్రిష్ణ, ఈ.నరేష్, ఎ.వెంకన్న, సిహెచ్.భూమేశ్వర్, బి.అశోక్, చిలుక శంకర్, ఎం.కొమురయ్య, కె.మొగిలి, కె.జ్యోతి, ఎస్.రాజన్న, సిహెచ్.అబేద్నేగో, ధర్మేందర్, మేరుగు చంద్రయ్య, పి.రమేష్, ఇ.మంగ, కల్యాణి, నర్సయ్య, కుమార్, ఎస్‌సి.బాబు, ఎండి.యూసుఫ్, కె.లింగమూర్తి, బి.ఆనంద్, రాజకొమురయ్య, సతీష్, మనోజ్, రాంకీ, బి.రమేష్, శివకుమార్, శ్రావణ్, ఎ.చంద్రయ్య తదితరులున్నారు.

## నిర్లక్ష్యంతోనే ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం వహిస్తున్న నిర్లక్ష్యం మూలంగానే ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఎఐటియుసి డిప్యూటీ కార్యదర్శి వైవీ.రావు అన్నారు. ఆదివారం యైటింక్లయిన్ కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం రీజియన్‌లో గత కొంత కాలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ప్రమాదంలో జీఎం స్థాయి అధికారులు సేఫ్టీపై నిర్లక్ష్యం వహించడం, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలనే వారిపై ఒత్తిడికి గురి చేయడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఇటీవల ఓసిపి 1 సిహెచ్‌పిలో వెల్డర్ కార్మికుడు జయంత్ కుమార్ మృతి చెందాడని, శనివారం ప్రాజెక్ట్ షవల్లో మంటలు చెలరేగి కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు. నిర్లక్ష్యం ఫలితంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి సిఅండ్ఎండి సింగరేణిలో తరుచూ జరుగుతున్న ప్రమాదాలపై దృష్టి సారించాలని, ప్రమాదాలపై విచారణ చేయించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. సమావేశంలో నాయకులు జూపాక రాంచందర్, కందికట్ల సమ్మయ్య, మల్లేష్, మద్రి రాజు, కె.రవికుమార్, కిరణ్ కుమార్, కొంకటి రాజయ్య, తోట మొండయ్య తదితరులున్నారు.

## రామగుండం స్లమ్ ఏరియాలలో మరో ఐదు బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయండి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంత స్లమ్ ఏరియాలల్లో మరో ఐదు బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యాల కోసం బస్తీ దవఖానాలు ఏర్పాటు చరిత్ర అని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేద వారు ఎక్కువగా నివసించే పికె రామయ్య కాలనీ, మాతంగి కాలనీలో గతంలోనే రెండు బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో మరో ఐదు బస్తీ దవఖానాలు స్లమ్ ఏరియాల్లో ఏర్పాటు చేయాలని, తద్వారా పేద కాలనీలో నివసించే వారికి ఉచిత వైద్యం అందుటంతోపాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు హరీష్ రావు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని స్లమ్ ఏరియాల్లో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు.

## శాసన మండలి వైస్ చైర్మన్, విప్‌గా నియమితులైన బండ ప్రకాష్, పాడి కౌశిక్ రెడ్డి లకు శుభాకాంక్షలు

- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట ఎంపిపిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, హైదరాబాద్ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే ఈ నెల 2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల హాల్ టికెట్లు సంబంధిత కాలేజీలో లాగిన్ నుంచి పొందాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి డి.కల్పన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరుగనున్నాయని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్స్‌లో తమ పరీక్ష తేదీ, సమయం, కేంద్రాన్ని జాగ్రత్తగా చూసుకొని సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా హాల్ టికెట్స్ జారీ చేయాలని, పరీక్ష సజావుగా జరిగేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.

# యాదాద్రి తరహాలోనే కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులను గుర్తించారు. ఇందుకు గాను ఆర్కిటెక్టర్ ఆనంద సాయి ఆధ్వర్యంలో యాదాద్రి నమూనాలోనే కొండగట్టు ను తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆలయం చుట్టూ మాడ వీధులు, భక్తులకు వసతి గృహాలు, ఘాట్ రోడ్, నిరంతర తాగునీటి సరఫరా తో పాటుగా ఆలయ అనుబంధ ఆలయాలకు ప్రత్యేక నిర్మాణాల వంటి అభివృద్ధి పనుల ప్రణాళికలను రూపొందించడానికి చర్చించారు. అంతేకాకుండా ఆలయంలో సిబ్బంది కొరత మూలంగా అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆలయంకు పోస్టులను మంజూరు చేయాలని సర్పంచ్ తిరుపతి రెడ్డి తో పాటు పలువురు ధర్మకర్తలు సూచించారు. 20 ఏళ్ళ క్రితం కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, నిధులు కేటాయించకపోవడం నిర్లక్ష్యానికి గురి కావడం కారణంగా ఆలయ అభివృద్ధికి నోచుకోలేదని, ఆలయంకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా వేల సంఖ్యలో జయంతి సందర్భంగా కొండగట్టుకు తరలివస్తున్న వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి సిఎం కేసీఆర్ నిధులు మంజూరు చేయడం హర్షనీయమని పలువురు ధర్మకర్తలు పేర్కొన్నారు. సిఎం నిధులు మంజూరు చేయడంతో కొండగట్టు అంజన్న ఆలయానికి కొత్త వైభవం సంతరించనుందని వారన్నారు.

### అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్

సిఎం కొండగట్టుకు నిధులు మంజూరు చేసినందున ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ యాస్మిన్ బాష అన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ల్యాండ్ రెవెన్యూ, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, వివిధ శాఖలు కొండగట్టులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అవసరమైన నివేదికలు, కార్యాచరణ ప్రణాళికలను రెడీ చేసి అమలుకు సన్నద్ధం కావాలన్నారు. కాగా సిఎం పర్యటన సందర్భంగా నాచుపల్లి జేఎన్‌టియు సందర్భంగా గల హెలిప్యాడ్‌ను జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు. అంతేకాకుండా సిఎం రివ్యూ సమావేశానికి ఈవో కార్యాలయం గెస్ట్ హౌస్‌తో పాటు పాత గెస్ట్ హౌస్‌లను కూడా పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఆలయ ఈవో వెంకటేష్, తహశీల్దార్ సుజాత పాల్గొన్నారు.



## శాసన మండలి విప్ భాను ప్రసాద్‌రావును కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావును పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథనికి జరిగిన లాభం ఏమిటో సిఎం చెప్పాలి

## - పాదయాత్రలో బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గ ప్రజలకు కలిగిన లాభం ఏమిటో ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గం ప్రజలకు చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ప్రజాచైతన్య పాదయాత్రలో భాగంగా 6వ రోజు ఆదివారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలో కనుకునూర్ నుండి ప్రారంభించిన పాదయాత్ర రెడ్డిపల్లి, బోర్లగూడెం, నర్సింగాపూర్, మీనాజీపేట గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ఇంటిఇంటికి వెళ్లి బిజెపి గురించి వివరించారు. అనంతరం సింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ప్రభుత్వం లక్షకోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి సాగునీరు అందటం లేదన్నారు. పైగా ఈ ప్రాజెక్టు కింద భూములు కొల్పోయిన వారికి పూర్తిస్థాయిలో పరిహారం అందలేదన్నారు. అదేవిధంగా బ్యారేజీల ముంపుతో వేలాది ఎకరాలు ప్రతిసంవత్సరం నీటమునిగి పంటలు కోల్పోవలసి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో మంథని రైతులకు ఏం లాభం జరిగిందని ఆయన అన్నారు. మంథని నియోజకకవర్గంలో జరుగుతున్న ప్రజాచైతన్య పాదయాత్రకు రోజురోజుకు ప్రజా ఆదరణ పెరుగుతుందని తట్టుకోలేక అధికారపార్టీకి చెందిన వారు తమ పార్టీ జెండా గద్దెలను కూల్చివేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాదయాత్రలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనేక మంది యువకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య, అధ్యక్షుడు పిలమర్రి సంపత్, నాయకులు మల్క మోహన్‌రావు, పోతరవేన క్రాంతికుమార్, నాంపల్లి రమేశ్, చిలువేరి సతీష్, కోరబోయిన మల్లికార్జున్‌తో పాటు పలువురు బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకో... బీజేపిలో చేరిపో

## - భోగ శ్రావణికి కౌన్సిలర్ రాము సవాల్



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి బిజెపిలో చేరేందుకు పావులు కదుపుతున్నారని దీనికి ముందే తన నిజాయితీని నిరూపించుకోవాలని అప్పుడే స్వాగతిస్తామని 24వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము(రమేష్) సవాల్ విసిరారు. ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు. గత మూడేళ్లగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొనసాగిన శ్రావణి ఏనాడు పట్టణ సమస్యలను పట్టించుకోకుండా తన స్వలాభం కోసం పనిచేశారన్నారు. పట్టణంలో హరితహారంలో నాటిన మొక్కల వివరాలు అడిగితే జవాబు లేదని లెక్కలు, మొక్కల వివరాలు చెప్పలేదన్నారు. నా స్వంత వార్డు 24లో 4 వేల మొక్కలను నాటినట్లు బిల్లు ఎత్తారని రాము పేర్కొన్నారు. ట్రీ పార్కులు, నర్సరీల పేరిట కోట్లాది బిల్లులు ఎత్తి వాటిని గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా రూ.4 లక్షల లెక్కన డీజిల్‌పై మామూళ్లు తీసుకొని అపవాదును కౌన్సిల్‌పై, సంబంధిత సెక్షన్ అధికారిపై నెట్టేరన్నారు. డీజిల్ కుంభకోణాన్ని బయటకు తీసి మహిళా కమిషనర్‌ను బదిలీ చేయించిన సంఘటన అందరికి తెలుసన్నారు. జగిత్యాల మున్సిపల్ చరిత్రలోనే మాయనిమచ్చ రెండు సార్లు ఏసిబి దాడులు శ్రావణి హయాంలోనే కాదా అని రాము ప్రశ్నించారు. తన కుటుంబ స్వలాభం కోసం పనిచేసిన శ్రావణి అవినీతి వ్యవహారాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ధర్నాలు చేసిన సంఘటనలున్నాయన్నారు. జాతీయ శక్తిగా ఎదిగిన బిజెపి పార్టీ మాములు పార్టీకాదని ఇందులో భోగ శ్రావణి చేరాలంటే తనపై వచ్చిన అవినీతి అక్రమాలన్ని నిజం కాదని నిరూపించుకొని నిజాయితీగా వస్తే బిజెపిలోకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతిస్తున్నామని 24వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము పేర్కొన్నారు.

# చిన్నారికి అండగా నిలిచి వైద్యసహాయం అందించిన జడ్పీ చైర్మన్

## - జడ్పీచైర్మన్‌కు రుణపడి ఉంటాం



**మంథని - ప్రభాతవార్త:** మూగ వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారిని అక్కున చేర్చుకుని ఆమెకు స్వయంగా దగ్గరుండి వైద్య చికిత్స అందించి ఆ చిన్నారి కుటుంబానికి అండగా ఉన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధును ఆదివారం చిన్నారి కుటుంబసభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంథని డివిజన్‌లోని ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన మంథని శ్రీనివాస్ కుతూరు 5 హృతిక మూగ, వినికిడి లోపంతో బాధపడుతుండగా వారి తల్లిదండ్రులు వారికి ఉన్న ఆర్థిక స్తోమత మేరకు వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రుల్లో వైద్యచికిత్స అందించారు. అయినను ఆ చిన్నారికి నయం కాకపోవటంతో జడ్పీ చైర్మన్ పుట్ట మధు వద్దకు వచ్చి తమ పరిస్థితిని వివరించి తమ కుతూరుకు వైద్యసహాయం అందించాలని వేడుకున్నారు. వెంటనే స్పందించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు వారిని హైదరాబాద్‌కు కు తీసుకెళ్లి తన ఇంట్లోనే ఉంచుకుని ప్రముఖ ఇఎన్‌టి ఆసుపత్రిలో స్వయంగా దగ్గరుండి వైద్యపరీక్షలు చేయించాడు. అనంతరం చిన్నారికి ముందుగా చెవిలో వినికిడి యంత్రాన్ని ఏర్పాటు చేసి స్పీచ్‌థెరపీ చేయించాలని తరువాత మాటలు వస్తాయని వైద్యులు చెప్పటంతో చిన్నారి కుటుంబంలో ఆశలు చిగురించాయి. కాగా ఆదివారం చిన్నారి హృతిక తల్లిదండ్రులు రాజగృహాలో జడ్పీచైర్మన్‌ను కలిసి వారు కృతజ్ఞతలు చెప్పటంతో పాటు తమ జీవితాంతం పుట్ట మధుకు రుణపడి ఉంటామని వారు తెలిపారు.

# ప్రథమ మహాసభను విజయవంతం చేద్దాం



**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నక్క పెద్దిరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసు రాజన్న వెల్గటూర్ మండల కార్మిక నాయకుల ఆధ్వర్యంలో బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 16 తేది గురువారం రోజున జగుగబోయే ప్రథమ మహాసభకు కార్మికులంతా విచ్చేసి ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు. సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వస్తున్నారని కావున మండలంలోని అన్ని గ్రామాల కార్మికులు వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. సభా స్థలం నాగవల్లి లక్ష్మి నరసింహస్వామి టెంపుల్ కిషన్‌రావుపేట అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతపు రమేష్, బుధరపు పరమేశ్వర్, దుబ్బయ్య, దూడ నర్సయ్య, నక్క శంకర్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో బంగారు పథకం సాధించడం గర్వకారణం



**రామడుగు ప్రభాతవార్త:** జాతీయ స్థాయిపవర్‌లిఫ్టింగ్ మాస్టర్స్ 1 93 కిలోల విభాగంలో రామడుగు మండల చిప్పకుర్తి గ్రామానికి చెందిన పులి ఆంజనేయులు గౌడ్ బంగారు పథకంసాధించడం పట్ల గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, వెంకటేరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం గోపాల్‌రావుపేట గ్రామంలో స్థానిక జిమ్ ఫిట్‌నెస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో పులి ఆంజనేయులు గౌడ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యువకులు అందరూ కూడా చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్తుతోపాటు మంచి ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కేవలం రెండు నెలలో 3 బంగారు పథకాలు సాధించి మండల జిల్లా రాష్ట్రాలకి పేరుతేవడం సంతోషకరమని రాబోయే రోజుల్లో అంతర్జాతీయ వేదికల మీద తప్పకుండా మరిన్ని పథకాలు సాధించాలని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిమ్ డైరెక్టర్ శేఖర్, పెగడపల్లి ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నాగుల రాజశేఖర్‌గౌడ్, మండలబిసి సెల్ ప్రెసిడెంట్ మామిడాల నాగరాజ్, శాతవాహన యూనివర్సిటీ స్ట్రాంగర్ మెన్ నవీన్, తోటి క్రీడకారులు పాల్గొన్నారు.


# ఏళ్లు గడిచినా ముందుకు సాగని మోత్కురావుపేట రహదారి పనులు

## - నిలిచిపోయిన రాకపోకలు - ఇబ్బందిపడుతున్న ప్రజలు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి-మోత్కురావుపేట రహదారి నిర్మాణ పనులు సంవత్సరాలుగా 'కొనసాగుతూనే ఉన్నాయి'. గత కొద్ది సంవత్సరాల నుండి ఈ రోడ్డు నిర్మించాలని చందుర్తి మేడిపల్లి మండల ప్రజలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం 2018 సంవత్సరంలో 19 కోట్ల 75 లక్షల రూపాయలను మంజూరు చేయగా ఇట్టి



నిధులతో రోడ్డు పనులను ప్రారంభించారు. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు రోడ్డు నిర్మాణం చేయవలసి ఉండగా మధ్యలో అటవీశాఖ భూమి ఉండడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. చందుర్తి గ్రామ శివారు నుండి మూడు కిలోమీటర్ల రహదారికి అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మూడు కిలోమీటర్ల రహదారిలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసి ఉంది. ఒర్రె శివారులో తాత్కాలికంగా పైపులు వేసి మట్టిపోసినప్పటికీ వర్షానికి కొట్టుకుపోయింది. కల్వర్టు వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఇంతవరకు రెండు మండలాలకు రాకపోకలు జరిగాయి. భారీ వర్షాలకు కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మూడు కిలోమీటర్ల రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చపట్టి కల్వర్టు పనులు కూడా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా అటవీశాఖ అనుమతుల పేరిట రోడ్డు నిర్మాణ పనులు 'కొనసాగుతూనే' ఉన్నాయి. ప్రతి శివరాత్రికి నాయకులు రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఆర్టీసీ బస్సులు నడిచేవి. ఈ సంవత్సరం రహదారికి మరమ్మతులు చేపట్టకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా పాలకుల నిర్లక్ష్యంతో రహదారి పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.



### త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం అవుతాయి
### - ఆర్‌అండ్‌బి ఏఈ సతీష్‌రెడ్డి

చందుర్తి-మోత్కురావుపేట మధ్యలో అటవీశాఖ అనుమతులు లభించకపోవడంతో మూడు కిలోమీటర్ల రహదారి పనులు నిలిచిపోయాయని అటవీ ప్రాంతంలో భూములు కోల్పోగా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో మూడు ఎకరాల భూమిని అటవీశాఖకు కేటాయించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన అటవీశాఖ అనుమతుల ప్రక్రియ చివరి దశకు చేరుకుందని అటవీశాఖ అనుమతులు రాగానే ప్రారంభం అవుతాయన్నారు.

# శివపార్వతుల కల్యాణ కరపత్రం ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రం లోని మర్రిచెట్టు దేవాలయంలో ఈనెల 17న జరిగే శ్రీ స్వయంబు పార్వతిసమేత శ్రీరామ లింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ అభివృద్ది కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం జరిగిన రోజున సాయంత్రం స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుందని, అదేవిధంగా 18న శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు జరుపబడుతాయని, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కళ్యాణంపై కూర్చునే భక్తులు పసుపు,కుంకుమ, విడి బియ్యం పూలదండలు, కొబ్బరి కాయలు, జాకెట్ ముక్కలు, అగర్ బత్తులు, మంగళహారతి, 1016 రూపాయలు తీసుకుని రావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు, పూజారి రామలింగయ్యశర్మ, కమిటీ సభ్యులు గన్నురమేష్, పులిరమేష్, మహంకాళి రవీందర్, గట్టురాజు, కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హాత్‌సేహాత్ జోడు పాదయాత్రను విజయవంతం చేయాలి



కొడకండ్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గంలో మంగళవారం రోజు దేవరుప్పుల మండలంనుంచి పాలకుర్తి వరకు జరిగే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలని మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త, నాయకులు తప్ప కుండా పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమ నర్సయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మరపు భిక్షపతి, ఎస్టీసెల్ అధ్యక్షులు రాహుల్‌నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్, శ్రీను, ఖలీమ్, అంజయ్య, శివరాములు, వెంన్న, రాము, వెంకన్న, సోమన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సేవా దృక్పథం లయన్స్ సొంతం

**-నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తాం**

**-లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గంటా రమేష్‌బాబు**



మణుగూరు రూరల్,ఫిబ్రవరి,12 ప్రభాతవార్త: సేవా దృక్పథం లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు సొంతమని, పేద ప్రజలకు సేవలందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు రీజియన్ ఛైర్‌పర్సన్ గంటా రమేష్‌బాబు అన్నారు. ఆదివారం మణుగూరు సిటైపు ఇల్లందు క్లబ్‌లో రీజియన్ చైర్మన్ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ గంటస్ రీజినల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాకమాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు.. నిత్యం సమస్యలతో సతమతవుతున్న బాధితులకు, నిరుపేదలకు మేము న్నామంటూ లయన్స్‌క్లబ్ సేవలు ఆశాదీపంగా నిలుస్తున్నాయన్నారు. రెక్కాడితే దొక్కాడని ఎందరో నిరుపేదలను ఆదుకుంటూ..చేయూతనిస్తూ..భరోసా కల్పిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలలో ఆదర్శంగా నిలుస్తున్నారని క్లబ్ చేస్తున్న సేవలను పాయం అభినందించారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దండా రాధాకృష్ణ మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయడంలో ఆనందం ఉందని.. సమాజ సేవ చేయాలనే సంకల్పంతోనే పలు కార్యక్రమాలు చేస్తున్నామని..పేదల సంతోషాన్ని పట్టించుకుంటేనే సమాజం బాగుంటుందన్నారు. బెస్ట్ క్లబ్ అధ్యక్షుడిగా అవార్డు రావడం తన భాధ్యతను వ ం రీ ం త పెంచుతుందన్నారు.( పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్,మల్లిపుల్ పోరెడ్డి, గోపాల్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ గంటా రమేష్ చేతుల మీదుగా బెస్ట్ క్లబ్ అవార్డు అందుకున్నారు) లయన్స్‌క్లబ్ మణుగూరు వ్యవస్థాపకులు హరిబాబు సలహాలు, సూచనలతో పాటు లయన్స్ సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. వరద బాధితులకు అమ్మనాన్న వృద్దాశ్రమంలో 10రోజులు పాటు భోజన వసతి కల్పించడం జరిగిందని అదేవిధంగా మణుగూరు జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 41రోజుల పాటు అన్నదాన కార్యక్రమం,ఇండ్లు కాలిపోయిన వారికి ఆపన్నహస్తం,200మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం,అంతేకాకుండా రూ.40వేల ఖర్చుతో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐఐటి పుస్తకాలు,మణుగూరు అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత,అశ్వాపురం కళాశాలలో విద్యార్థులకు రూ.20వేలు అందజేత.సొంత ఖర్చులతో ఆదర్శ వివాహాలు,ఆకలిగొన్న వారికి స్వయంగా వడ్డించడం ఎంతో సంతృప్తినిస్తోందని లయన్స్ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వ్యవస్థాపకులు హరిబాబు, రాము, తారప్రసాద్, రమేష్, ముత్యాలరావు, దుస్సా సమ్మయ్య, 9క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.



## కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని తిరుపతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర

**బచ్చన్నపేటకు చేరుకున్న**

**తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పిడిశెట్టిరాజు**



బచ్చన్నపేట, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ను పురస్కరించుకుని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకన్న దేవస్థానం వరకు సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామం పీవీ నరసింహారావు కాలనీకి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకుడు పిడిశెట్టి రాజు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈసందర్భంగా సైకిల్ యాత్ర ఆదివారం బచ్చన్నపేటకు చేరుకుంది. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ప్రజా శ్రేయస్సుకు కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు మంచి జరగాలని ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో రాష్ట్రం ఏర్పడి నుంచి నేటివరకు కేసీఆర్ ప్రతి పుట్టినరోజు వేములవాడ నుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర, సైకిల్ యాత్ర చేశామని తెలిపారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల ప్రజలు పాల్గొన్నారు.

## రజకవృత్తి దారులకు కేటాయించిన బడ్జెట్‌ను సవరించాలి

జఫర్‌గడ్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించారని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ రాష్ట్ర రజక వృత్తిదారుల సంక్షేమానికి సరిపోదని, వెంటనే ప్రభుత్వం సవరించి రజక వృత్తిదారుల సంక్షేమ అభివృద్దికోసం ప్రత్యేకంగా బడ్జెట్ సమావేశంలోనే నిధుల ప్రకటన చేయాలన్నారు. ఉచిత విద్యుత్‌కోసం రజక ఫెడరేషన్ బడ్జెట్ నుంచి కాకుండా ప్రత్యేకంగా ఇతర వర్గాలకు ఉచిత విద్యుత్ సబ్సిడీ లాగా ప్రభుత్వమే భరించాలని కోరారు. గత సంవత్సరం 53కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయలేదని, గత సంవత్సరం బడ్జెట్‌ను కూడా విడుదల చేయాలని వారు డిమాండ్‌చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి వెలువడిన అన్నిరకాల జీవోలను తెలంగాణ ప్రభుతానికి అనువదించి అమలుచేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాన్నికోరారు. కార్యక్రమంలో నల్లతీగల చిరంజీవి, మాదరాజ్‌సంపత్, గుడికందుల సమ్మయ్య, మాదరాజు సోమయ్య, నల్లతీగల బాలయ్య, శ్రీనివాసు, మొగిలి, సాయిలు, పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

చింతకాని ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18,19,20 తేదీలలో నిర్వహించనున్న తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 41 ఏండ్లుగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈ ఏడాది కూడా 18వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 20వ తేదీ వరకూ కబడ్డీ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 40వేల రూపాయలు రెండవ బహుమతి 30వేల రూపాయలు, మూడవ బహుమతి 25వేల రూపాయలు, నాల్గవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి15వేల రూపాయలు,ఆరవ బహుమతి10వేల రూపా యలు అందజేయనున్నట్లు తెలిపారు.




## ఆ ముగ్గురితో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియుకి ఎలాంటి సంబంధం లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తోకల రమేష్, జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్నలకు సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ పార్టీకి, ఐఎఫ్‌టియుకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ముగ్గురు తమ పార్టీ నుంచి ఒక సంవత్సరం క్రితం ఏర్పడిన ప్రజా పంథా అనే సంస్థలో చేరారని, ఆ ప్రజా పంథా కూడా ఒక సంవత్సరం క్రితం తమ నుంచి విడిపోయినటువంటి ఒక విభాగం అని, ఆ ముగ్గురు ఆ సమయంలో అందులో చేరారని స్టేట్‌మెంట్ విడుదల చేశారని తెలిపారు. ఆ స్టేట్‌మెంట్‌లో ఒక సంవత్సరం క్రితం విడిపోయిన ప్రజా పంథా పార్టీని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లను వాళ్ళ కొత్తగా రూపొందించిన డాక్యుమెంట్లను విలీనం తర్వాత రూపొందించిన డాక్యుమెంట్లను తాము అధ్యయనం చేసి ప్రజా పంథా పార్టీలోకి వెళ్లామని వారు ప్రకటించారని తెలిపారు. రాజకీయ అంశాలు నచ్చి బయటకు వెళ్లడం వాళ్ల హక్కని, అయితే రాజకీయ అంశాలను, సిద్ధాంతాంశాలను వారు అధ్యయనం చేశారా... చేసి పోయారా... చెయ్యక పోయారా ఇతర కారణాలు ఏమైనా ఉంటే బయట ప్రపంచానికి అందులో వచ్చిన స్టేట్‌మెంట్ మీదనే ఆధారపడుతుందని తెలిపారు. మేము వాళ్ళ మాట్లాడారు కాబట్టే రాజకీయాల వరే పరిమితమై మాట్లాడుతూ ఒక సంవత్సరం క్రితం డివికె, పోటు రంగా రావు నాయకత్వంలో సంవత్సరం కింద పోయిన వారు వాళ్లు ఎందుకు పోయారు అనేటువంటి విషయం కేంద్ర కమిటీ అప్పుడే ప్రకటించిందని, రాజకీయ అభిప్రాయాలు ఉన్నంత మాత్రాన చీలిక వాదం అనేటువంటిది కరెక్ట్ కాదని అభిప్రాయాలు, భిన్నాభిప్రాయాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. అందు కోసం వెళ్లాల్సిన అవసరం లేదని, పార్టీలో అంతర్గత పోరాటం అనేది కమ్యూనిస్టులో పార్టీలో ఉంటుందని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిఆర్ఎస్ నాయకునికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన లింగం చిన్నమల్లయ్య గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లయ్యను ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నూరి ఓదెలు, ఉప్పు శ్రీనివాస్, కూరాకుల ఓదెలు, రావుల కుమార్, బండి శంకర్, మామిడి సంపత్ తదితరులున్నారు.

## మూగ, వినికిడి లోపంతో బాధ పడుతున్న చిన్నారికి అండగా నిలిచిన జడ్పీ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదబండకు చెందిన మంథని శ్రీనివాస్ కూతురు హృతిక మూగ, వినికిడి లోపంతో బాధ పడుతుంది. ఈ మేరకు వైద్యం చేయించే ఆర్థిక పరిస్థితి లేని శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డికి సమస్యను వివరించగా, ఆ విషయాన్ని రాజిరెడ్డి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు వివరించారు. దీంతో స్పందించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హైదరాబాద్‌లోని తన నివాసంలో వసతి కల్పించి ప్రముఖ ఈఎన్‌టి ఆసుపత్రికి స్వయంగా తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. పరీక్షలు చేసిన వైద్యులు చెవిలో మిషన్ ఏర్పాటు చేయాలని, ఆ తరువాత మూడు మాసాల పాటు స్పీచ్ థెరపీ చేయించాలని, అలా చేయడం ద్వారా చిన్నారికి మాటలు వచ్చే అవకాశం ఉంటుందని తెలుపుగా మూడు మాసాల పాటు హైదరాబాద్‌లో శ్రీనివాస్ కుటుంబానికి జడ్పీ చైర్మన్ వసతి కల్పించడంతోపాటు ఆసుపత్రిలో చికిత్సకు సంబంధించిన ఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఇచ్చిన హామీతో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేస్తున్న వేజ్‌బోర్డు సంఘాలు

### - తెలంగాణ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వేలాది మంది కార్మికులకు వేజ్‌బోర్డు సంఘాలు అన్యాయం చేస్తున్నాయని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆరోపించారు. ఐదు సంవత్సరాల ఒక సారి కోల్ ఇండియా స్థాయిలో జరిగే కార్మికుల వేజ్‌బోర్డులో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఒప్పందం చేయించడంలో గానీ, అమలు చేయించడంలో గానీ కార్మిక సంఘాలు కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు. వేలాది మంది కార్మికులకు న్యాయంగా రావాల్సిన వేతన ఒప్పందాలు చేయించేందుకు జాతీయ సంఘాలు ఇప్పటికైనా పట్టించుకోవాలని ఆయన కోరారు. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు ఉద్యోగులుగా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేదని, కోల్ ఇండియా అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు కూడా చెల్లించడం లేదని, వీటన్నింటిపై వేజ్‌బోర్డు సంఘాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## హరిపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని హరిపురం గ్రామ కాంగ్రెస్ కమిటీని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు చేనవేన సాయి కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా చేనవే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అనుముల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కూస సంపత్, యూత్ కమిటీ అధ్యక్షులుగా అనుముల సంపత్, ఉపాధ్యక్షులుగా శెట్టి అనిల్ కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, యువ నాయకులు బక్కతట్ల వినత్, సీనియర్ నాయకులు చేనవేన రవీందర్, బోడ రవి, తాడూరి సాంబయ్య, చేనవేన కొమురయ్య, అనుముల సాయి రెడ్డి, ఏగుర్ల కుమార్, పిల్లి కార్తీక్, ఎండి.మొహమ్మద్ ఈజాజ్, మునిగంటి శ్రీకాంత్ తదితరులున్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

### -- బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్


ఓదెల, ప్రభాత వార్త:



క్రీడాకారులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఓదెల మండలంలో కేసీఆర్ కప్ లీగ్ – 2 గుంపుల వర్సెస్ శానగొండ మ్యాచ్‌ను యూత్ మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, యువ నాయకులు జోంగిని వెంకటేష్ గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కేసీఆర్ కప్ పెట్టడం అభినందనీయం అన్నారు. నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, సంపత్ రెడ్డి, క్రీడాకారులు ప్రవీణ్, ప్రమోద్, రాజేష్, సంతోష్, అనిల్, రాకేష్, పవన్, నరేష్, దిలీప్, అఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి దంపతుల కుమార్తె అలేఖ్య హేమంత్ రెడ్డి వివాహం కరీంనగర్ పట్టణంలోని దాసరి విజయ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ మేరకు పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎక్కేటి అనంత రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, లక్ష్మిరాజ్యంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ విప్' కి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని నియమిస్తూ సీఎం కేసీఆర్ శనివారం ఉత్తర్వులను అందజేసిన నేపథ్యంలో ఇల్లందకుంట మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ ఆదివారం శాసన సభలో పాడి కౌశిక్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న హుజూరాబాద్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కౌశిక్ రెడ్డిని గెలిపించుకొని గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే రేసులో మరో కీలక నేత

**-నియోజకవర్గంలో పావులు కదుపుతున్నా మంత్రి కేటీఆర్ సన్నిహితుడు**

**-సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కి కొత్త తలనొప్పి**

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త*



ఖనాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేసులో తాము ఉన్నామని అధికార పార్టీలో ఇప్పటికే చాలా మంది లీకులు ఇస్తున్నారు. ఇందులో మరో నేత చేరబోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తో సంప్రదింపులు కూడా జరిగినట్టు తెలుస్తోంది. ఇంతకీ బడా నేత ఎవరు? ఇటీవల కాలంలో కేటీఆర్ పలు సందర్భాల్లో ఆయన అత్యంత మిత్రులు గురించి చెప్పినప్పుడు అందులో ఎక్కువ సార్లు చెప్పిన పేరు రాథోడ్ జాన్సన్. మంత్రి కేటీఆర్ స్నేహితుడు అమెరికాలో స్థిరపడి ఐటి రంగంలో తనదైన ముద్రను వేశారు. ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఇటీవల కేటీఆర్ అమెరికా వెళ్ళినప్పుడు తన స్నేహితుడిని చూసి ఎంతో గర్వపడ్డారు. ఇటీవల మంత్రి కేటీఆర్ దావోస్ పరయటనలో కూడా మంత్రి వెంటే ఉన్నారు.

## నియోజకవర్గంలో పలు రహస్య మంతనాలు

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున పోటీ చేసెందుకు తన వర్గాన్నా ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీనికి ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు సైతం శ్రమిస్తున్నారని సమాచారం. ఇప్పటికే ఖానాపూర్ కేంద్రంగా పలు మండలాలకు చెందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులతో మంతనాలు జరిపినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వారు కూడా సానుకులంగా స్పందిస్తూ జాన్సన్ రాథోడ్‌కే పార్టీ టికెట్ ఇవ్వాలని లోలోపల చర్చించుకుంటున్నారని, అలాగే బిఆర్ఎస్ పార్టీకి అనుకులంగా స్థానిక ఎమ్మెల్యే వ్యతిరేకంగా ఉన్న వాళ్ళు ఇతర పార్టీలకు చెందిన నేతలతో కూడా మాట్లాడుతూ వారికి పూర్తి మరోసా కల్పిస్తూ, హైదరాబాద్ స్థాయిలో వారికి దగ్గరుండి తనవంతు సహాయసహాకారాలు అందిస్తూ మంత్రి కేటీఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో కార్యాచరణ చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంన్నారని సమాచారం.

## ఖనాపూర్‌లో ఇప్పటికే కార్యచరణ మొదలు

రాథోడ్ జాన్సన్ ఆయన టీం ఇప్పటికే ఖనాపూర్ కేంద్రంగా ప్రజల మన్ననలు పొందేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కింది స్థాయి పనులు ఎలా జరుగుతున్నాయి అని స్థానిక నాయకుల ద్వారా సమాచారం సేకరిస్తూ తన రూట్ మ్యాప్‌ను సైతం సిద్ధం చేసుకుంటున్నట్లు ఇటీవల పట్టణ కేంద్రానికి చెందిన ఒక బాలుడికి గుండే సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హాస్పిటల్‌లో శాస్త్ర చికిత్స జరుగగా రాథోడ్ జాన్సన్ హాస్పిటల్‌కి చేరుకోని డాక్టర్లతో మాట్లాడి డిశ్చార్జి బిల్లు కట్టి ఆ పసి బాలుడిని ఆదుకుని ప్రజల మన్ననలు పొందారు. అలాగే లోలోపల పలువురికి ఆర్థిక సహాయాలు చేస్తూ చేదోడ్ వాదోడుగా ఉంటూ మంత్రి కేటీఆర్ మన్ననలు పొందుతున్నారు.

## సిట్టింగ్ ఎమ్మెల్యేకు తప్పని తిప్పలు

నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే పలువురు ఇచ్చిన లీకులతో అయోమయంలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానయక్‌కి జాన్సన్ రాకతో మరింత తిప్పలు తప్పవు అని కార్యకర్తలు అభిమానులు వాపోతున్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ ఎవరికి టికెట్టు ఇస్తుందో అని కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు**

*కెరమెరి,ప్రభాతవార్త :*



గ్రామంలో నెల కొన్న ప్రతీ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారం దిశగా కృషిచేస్తానని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు అన్నారు. ఆదివారం కెరమెరి మండలంలోని జోడే ఘాట్ గ్రామాన్ని ఆది వారం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడకల గదుల ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. త్రాగునీరు, ఇతర సౌకర్యాల కల్పనపై చర్యలు తీసుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఆర్ఐ సుధాకర్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఏఈ ఇందన్, ఉప సర్పంచ్ ధర్మేందర్, సావిత్రి, క్షేత్ర సహాయకులు సుభాష్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, కెరమెరి మండల తహసీల్దార్ సాయన్న, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్థికదేహాన్ని సందర్శించిన ఎంపి కవిత

*నెల్లికుదురు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

మండలంలోని భూక్య ధాన్యతండాకు చెందిన సీనియర్ నాయకులు ధాన్య నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న మానుకోట ఎంపి మాలోతు కవిత హుటాహుటిన ఆదివారం తండాకు చేరుకుని పార్థికదేహాన్ని సందర్శించి ఘన నివాళ్ళుర్పించి, కుటంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కోఆర్డీనేటర్ బాలాజీ నాయక్,మహాబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రు నాయక్‌లతో పాటు పలువురు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# హోంశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

*ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మాత్యులు మహమూద్ అలీని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠ్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. నలుగు వరుసల రోడ్డు విస్తరణలో భాగంగా రెబ్బెనలోని జామ మసీదు కూల్చి వేయడంతో పాటు నూతన మసీదు నిర్మాణానికి, షాదిఖాన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా మంత్రి వర్యులు స్పందించి నిధులు మంజూరు చేసేందుకు హామీ ఇంచినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆత్రం సక్కును మంత్రి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు జహీర్, బాబా, కోఆప్షన్ సభ్యులు జహరుద్దీన్, నాసిర్ ఉస్మాని, బీఆర్ఎస్ నాయకులు మోడేద్ సుదర్శన్‌గౌడ్, బొమ్మినేని శ్రీధర్, యువ నాయకులు గుంపుల విమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపో కోసం నూతన భవనాన్ని నిర్మించాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



ఆసిఫాబాద్ బస్సు డిపో భవనం పురాతనంగా మారిందని దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అసెంబ్లీలో సంబంధిత మంత్రిని బడ్జెట్ సెక్షన్‌లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి డిపో ఆసిపాబాద్ అని అప్పుడు నిర్మించిన భవనం కావడంతో చాలా పురాతనంగా మారిందని దాని స్థానంలో నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ అవరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# వైభవంగా నల్లపోచమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రం లోని శివాజీ నగర్‌లో గల ప్రసిద్ది చెందిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రథమ వారి కోత్సవాన్ని ఆది వారం వైభవంగా నిర్వ హిం చారు. ఈ సం దర్భంగా గోదావరి నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో భాజా భజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి అభిషేకాలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

*కౌటాల,ప్రభాతవార్త :*

కౌటాల మండల కేంద్రంలో నజరేత్ మిషన్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు బ్రదర్ ప్రకాష్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరానికి ముఖ్య



అతిథులుగా కౌటాల, చింతలమానేపల్లి ఎంపీపీలు బసర్కార్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ బ్రదర్ ప్రకాష్ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఓ సదుద్దేశ్యంతో మండల కేంద్రంలో ఈ దవాఖానాను నిర్మించి తక్కు ఖర్చుతో పేదలకు వైద్య సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం దవాఖాన ఇంచార్జి స్టివెన్ మాట్లాడుతూ బ్రదర్ ప్రకాష్ ఎల్లప్పుడూ పేదలుక సేవ చేయాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన దావాఖానే ఈ నజరేత్ మిషన్ హాస్పిటల్ అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పొగాకు, గుట్కా, జర్దా,కర్రలకు అలవాటు పడటంతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని గ్రహించి గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ల బస్‌ను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 1500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వొజ్జల మౌనీష్, ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి మనీష్, నాయకులు రవీందర్‌గౌడ్, సంతోష్, డబ్బాబాపు, మధుకర్‌లు ఉన్నారు. వైద్య సేవలు అందించిన వారిలో వైద్యాధికారులు సుమిత్‌కుమార్, ప్రవీణ్ సింగ్‌నాయక్, రమాదేవి, గోపికుమార్, గంగారాం, రమ్య, శ్రీనివాస్, నాగరాజు, మహాలక్ష్మి, అర్పి, లిఖిత, కృష్ణ మేనేజ్‌మెంట్ కిరణ్‌కుమార్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్య సిబ్బంది, లాబ్,ఫార్మసీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

# ఐక్యతతోనే పోరాడి హక్కులు సాధించుకోవాలి

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

జర్నలిస్టులు ఐక్యతతోనే పోరాడి హక్కులు సాధిం చుకోవాలని టీయూ డబ్ల్యూ జే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పిలుపు నిచ్చారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దీర్ఘ కాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 13వ తేదీన జిల్లాలోని మండల కేంద్రాల్లో తాహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తిరుమల చారి, జిల్లా ఉపాధ్యాక్షులు అబ్దుల్ జమిల్, సురేష్, సంఘం నాయకులు, జర్నలిస్టులు సమ్మన్న, గంధం శ్రీను, మెహరాజ్, పల్లవి వెంకన్న, విరేశం, ఫరూఖ్, యూసుఫ్, రతన్,అబ్దుల్ సమీప్, అతిక్ ఉర్ రహమాన్, అహ్మద్ అమీన్, నసీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ బెల్ట్ షాపుల దందా

**-గల్లికో బెల్ట్ షాప్**

**-చూసి చూడనట్లుగా ఎక్సైజ్, అబ్కారీ సంబంధిత శాఖ**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విచ్చలవిడిగా అనుమతులు లేని బెల్టు షాపులు నిర్వ హిస్తునారు. అడిగే నాథుడు లేకపోవడంతో పుట్టగొడుగులా బెల్ట్‌షాపులు పుట్టుకొస్తున్నాయి. బెల్ట్‌షాపుల వ్యాపారస్తులు మాత్రం అడ్డగోలుగా దోచేస్తున్నారు. కిరాణా కొట్టులో కూల్ డ్రింక్ దుకాణల్లో, దాబాలలో జోరుగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. గల్లీ కో బెల్ట్ షాపు అనట్టు ఇలా దాదాపు మండల కేంద్రంలోనే 36 చోట్ల అక్రమ వ్యాపారం కొనసాగుతుందాన్ని బయట ప్రచారం. మండల కేంద్రంలోనే కాక అక్రమ బెల్ట్ షాపుల దందా పల్లెలకు పాకింది. పల్లెల్లో కల్తీ గుడుంబా సారా తాగి చాలా మంది అమాయకులు అనారోగ్యాలకు బారినపడి ప్రాణాలకు తెచ్చుకున్నారు. స్థానిక నాయ కుల అండదండలతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొన సాగుతున్నది. యువకులు మత్తు పానీ యాలకు బానిసలై



చదువుకు దూర మవు తున్నారు. మద్యం మత్తులకు అలవాటు పడిన యువకులు రోడ్డు ప్రమాదాలకు గురై నేడు తల్లిదండ్రులకు ఎనలేని దు:ఖాన్ని కలిగిస్తున్నారు. చాలా మంది మత్తు పానీయాలకు బానిసలై చెడు అలవాట్లకు దగ్గరై ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాలలో మద్యం మత్తు భార్యాభర్తల గొడవలకు దారితీసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. యువకులు మత్తు పానీయాలపై మునిగి దారణాలకు పాల్ప డుతున్నారు. సంబంధిత శాఖ వారు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న స్థానిక ప్రజలు వాపోతున్నారు. అక్రమ వ్యాపారస్తులు మాత్రం ఒక్కొక్క క్యాటర్‌కి రూ.30 నుం రూ.40 వరకు దండుతున్నారు. అక్రమ దందాను నిర్మూ లించాల్సిన ఎక్సైజ్, అబ్కారీ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అక్రమ వ్యాపారస్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని అక్రమ బెల్ట్ షాపులను అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక ప్రక్క మహిళ సంఘాలు కలిసి బెల్ట్ షాపుల ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తుంటే మరొక్క పక్క బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారుల వీరిపైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# గూడెం ఎత్తిపోతల పథకానికి శాశ్వత పరిష్కారం చూపించాలి

**-రైతులకు 24 గంటల నిరంత విద్యుత్ అందించాలి**

**-మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

గూడెం ఎత్తిపోతల పతకానికి శాశ్వత పరిష్కారం చూపించి రైతులకు నిరంతరం 24 గంటల విద్యుత్ అందించాలని మాజీ ఎమ్మెల్సి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. మండలంలోని నెల్కి వెంకటపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ తరచూ లీకేజీ కావడం వలన పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా పైప్ లైన్ లీకేజి అవుతున్న స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు గానీ, ప్రభుత్వం గానీ శాశ్వత పరిష్కారం చూపించకపోవడం శోచనీయం అన్నారు. రైతులకు 24 గంటల నిరంతరం విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం నాలుగు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ రెండు సమస్యల పరిష్కారం



వెంటెనే చేపట్టాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రైతుబంధు పేరిట కేవలం ఐదు వేల రూపాయలు ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం కాదు అని ఎరువుల ధరలు తగ్గించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిజేపి బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కరినీ ఒక్కరు తిట్టుకోవడం తప్ప రైతులకు న్యాయం చేసింది లేదని అన్నారు. అనంతరం నగసముద్రం ఆలయంలో ఏర్పాటు చేసిన నూతన పోచమ్మ ఆలయానికి 51 వేల రూపాయలు అన్నదానం చేసిన సందర్భంగా వెళ్లి దర్శించుకున్నారు. అలాగే నగసముద్రం గ్రామానికి చెందిన దండేపల్లి మండల కోఆప్షన్ సభ్యుడు అల్లావుద్దీన్(లల్లు) తల్లి మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ధర్మారావు పేట సర్పంచ్ దాసరి దేవక్క భర్త మృతి చెందగ వారి కుమారుడు ప్రేమ్‌చాంద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జిపిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్, ఎంపీటీసీలు బొడ్డు కమలాకర్, కొంగల నవీన్ వనపర్తి మాలిక రవి, సర్పంచ్‌లు బిల్లకూరి శంకరయ్య, బుక్య చంద్రకళ, ఎల్తపు శ్రీనివాస్, అన్నవెని ప్రేమల తిరుపతి, యూత్ అధ్యక్షులు ఆకుల దుర్గాప్రసాద్, నాయకులు గాండ్ల సత్య నారాయణ, బొప్పిడి మురళి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఇప్ప సురేందర్, మాజీ సర్పంచ్ జాడి పోషన్న, ఎస్‌సి సెల్ అధ్యక్షులు అరేపల్లి రమేష్, మోటపలుకుల రవి, కుదురుపకు శ్రీనివాస్, శరత్, మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కల బుచ్చన్న, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# బెల్లంపల్లి నాగ శివాలయంలో శివలింగాల ప్రతిష్ఠాపన కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మహా పుణ్యక్షేత్రం కాశీ క్షేత్ర శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి శివలింగాలతో పాటు, విఘ్నేశ్వర, ఆంజనేయ, శ్రీకృష్ణ విగ్రహాలను ప్రతిష్ఠాపించిన సబ్బని విజయలక్ష్మి-కృష్ణ దంపతులు. గత నెల ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి మహాపుణ్యక్షేత్రం కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకుని ఆ మహా పుణ్యక్షేత్రం నుండి శివలింగాన్ని తీసుకువచ్చి బెల్లంపల్లి కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల నాగ శివాలయంలో సబ్బని కృష్ణ విజయలక్ష్మి దంపతుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిన్న ఈ రోజు వేద పండితుల మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా మహాహోమం జరిపించి శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి శివలింగాలతో పాటు అందరికి అభయాన్ని ప్రసాదించే ఆరు అడుగుల ఎత్తు గల అభయ ఆంజనేయస్వామి, సకల విఘ్నాలు తొలగించే మూడడుగుల ఎత్తు గల విఘ్నేశ్వర స్వామి, నాలుగున్నర అడుగుల ఎత్తు గల గోవర్ధనగిరి ధార గోవిందా శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహాలను ప్రతిష్టించడంతో పాటు రెండు రోజులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సబ్బని అరుణ్ భవాని ఆకాష్ లింగాల కిరణ్మయి, వినయ్, సబ్బని రాజేంద్రప్రసాద్, గౌతమి, లక్ష్మి, తార అనన్య, అమర్త్య, ఓవియాన, నానిబాబులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి గ్రామానికి చెందిన పెర్క సంతోష్ కుటుం బానికి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మున్నూరు కాపు కులస్థుడైన పెర్క సంతోష్‌కు చెందిన పత్తి, వరిధాన్యం కాలిపోవడంతో మున్నూరు కాపు కుల సోదరుల సహకారంతో 24,500రూపాయలను బాధిత కుటుంబానికి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మాజి సంతోష్, గౌరవ అధ్యక్షుడు గజ్జిరామయ్య, తాలూకా అధ్యక్షుడు కలికోట రమణయ్య, జిల్లా యువజ సంఘం అధ్యక్షుడు గడ్డల సురేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు బొమెల్ల కిషన్, జిల్లా సలహాదారుడు తాటి రాంచెందర్, సుంకరి తిరుపతి, పిరిసింగుల కోటేష్, వార్ల మహేష్, పోతుగంటి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనం వేడుకలు

**-ఎన్నో ఏండ్ల తర్వాత ఒక్కచోట చేరిన విద్యార్థులు**

**-అలరించిన పూర్వ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**-ఛారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభించిన శ్రీరాంపూర్ జియం సంజీవరెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ పట్టణంలోని సిసిసి సింగరేణి హైస్కూల్ పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, గురువులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ బాల్య స్మృతులు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. 1985వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం వరకు పాఠశాలలో విద్యను అభ్యసించిన 76 బ్యాచ్‌లకు చెందిన సుమారు 2 వేల మంది పూర్వ విద్యార్థులు, పాఠశాలలో విద్యాబోధన చేసి పదవీవిరమణ పొందిన సుమారు 150 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశానికే తలమానికమని, ఎన్నో వేల మందికి ఉపాధి కల్పిస్తూ ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గోదావరిఖనిలో 500 కోట్ల రూపాయలతో నిర్మించే మెడికల్ కాలేజికి సంగరేణి సంస్థ తోడ్పాటు ఇస్తుందని తెలియజేశారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను గుడి లాగా భావిస్తూ సమావేశం కావడం అభినందనీయమని అన్నారు. మహాసమ్మేళనం సందర్భంగా సింగరేణి పూర్వ విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన ఛారిటబుల్ ట్రస్ట్, సింగరేణి పాఠశాల చరిత్ర, సాధించిన విజయాలు, మహోన్నత ఘట్టాలతో కూడిన సావనీర్‌ను జియం ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ మహాసమ్మేళనం వేడుకల్లో జియం త్యాగరాజు, డిజియం (పర్సనల్) గోవిందరాజు, కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర రావు, పాఠశాల ఇంఛార్జి హెడ్ మాస్టర్ రాధాకృష్ణమూర్తి, సమన్వయకర్తలు రాజారెడ్డి, వాణిశ్రీ పూర్వ విద్యార్థులు డి.సమ్మయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శ్యాంసుందర్ రెడ్డి, రవి వర్మ, బండారి శారద, జక్కుల మల్లేష్, గోశిక మనోజ్, బండి రమేష్, దప్పు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# నియంత్రిత సంస్థల నుండి అవసరమైనంత ఋణం పొందండి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



ప్రజలు నియంత్రిత సంస్థల నుండి అవసరమున్నంత ఋణం మాత్రమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ నెల 13 నుండి 17 వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2023 సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన బ్యాంక్ ఉద్యోగుల 2కె.ఎం.వాకథాన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా కొనుగోలు చేసే ముందు ప్రణాళిక తయారు చేసుకొని అవసరం మేరకు తెలివిగా ఖర్చు చేయాలని, పొదుపు చేసే అలవాటు ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడుతుందని, సంపాదనలో కొంత భాగాన్ని భవిష్యత్ అవసరాలకు కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం అధికమవుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో ఋణాలు అందించే మొబైల్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత సమాచారం కోసం వినియోగించే నంబర్ను బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ నుండి పొందాలని, ఓ.టి.పి.,సి.వి.వి., పాస్వర్డ్, పిన్, బ్యాంక్ ఖాతా, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని, డిజిటల్ సేవలు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉన్నా కూడా వాటి వినియోగంలో మోసాలకు గురి కాకుండా డబ్బు నష్టపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని నియంత్రిత ఋణ సంస్థల నుండి మాత్రమే ఋణాలను తీసుకోవాలని, ఋణం పొందే ముందు నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదవాలని, చెల్లించవలసిన వడ్డీ, ఇతర వివరాలను తెలుసుకోవాలని, మొబైల్లో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి రోజు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, మురుగు కాలువ పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సాజిబ్కుమార్ సాహు, బ్యాంకు ఉద్యోగులు, సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కమీషనర్ కథేంటి?

మంచిర్యాల, ప్రభాతవార్త



గత మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ భార్య జ్యోతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరికి తెలిసిందే కాగా, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం జరిగిన ఈ సంఘటనపై పలు రకాల కొత్తకొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మంచిర్యాల కవి ఒషనర్ కథేంటి, అయితే అతనిని పోలీసులు 306,498ఏ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు పాల్పడ్డ కమిషనర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తారా, లేక కొనసాగిస్తారా అసలు కమిషనర్ కథ ఏంటి అని మంచిర్యాల పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. అతని ప్రవర్తన వలన ఆయన భార్య సూసైడ్ చేసుకోవడంతో మంచిర్యాల కమిషనర్ రీజనల్ డైరెక్టర్ సస్పెండ్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు, అటు కాంట్రాక్టర్లు ఇటు మునిసిపల్ కార్యాలయ సిబ్బంది పట్టణ ప్రజలు ఏం జరుగుతుందోనని ఎదురు చూస్తున్నారు. కమిషనర్ దాదాపు సంవత్సర కాలం పాటు విధులు నిర్వహిస్తూ కార్యాలయ సిబ్బందిని తరచూ వివిధ రకాల కారణాలతో వేధింపులకు గురి చేస్తూనే వాడని, అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో కూడా వివిధ విభాగాలకు చెందిన వారితో ఎప్పుడు ముడుపుల విషయల్లో మీదో తా మాదో ఎంత పుచ్చుకుంటున్నారని పుట్టుబాటు వ్యాపారుల వద్ద నుంచి కూడా డబ్బులు ఆశించేవాడని సిబ్బందిని కూడా నమ్మకుండా విభజించు పాలించు అనేవిధంగా ప్రవర్తిస్తుండే వాడని జోరుగా ప్రచారం జరుగుతుంది. కమిషనర్ బాలకృష్ణ పైకి మంచి వ్యక్తిలా కనబడినప్పటికి తన మనసులోని అంతరంగాన్ని తనకు తానే బయట పెట్టుకున్నాడని కమిషనర్ భార్య కూడా వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడడం బాధా కరమని పట్టణవాసులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికిని మంచిర్యాల కమిషనర్ బాలకృష్ణ పై ఉన్నతాధికారులు శాఖ పరమైన విచారణ చేపట్టి తన భార్యను వేధించి ఇటు కార్యాలయ సిబ్బందిని వేధిస్తూ ఇబ్బందులకు గురి చేసి అభాసు పాలైన కమిషనర్ వెంటనే ఉద్యోగం నుండి సస్పెండ్ కాకుండా శాశ్వతంగా డిస్మిస్ చేయాలని పుర ప్రముఖులు నినదిస్తున్నారు. ఇతనికి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని భార్య తరుపు బంధువులు కూడా పలు మీడియాల ముందు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే, కాగా ఈ కమిషనర్ కథ ఎక్కడ వరకు వెళ్తుందో చూడాలి అని ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# జనసంద్రం నడుమ వెంకటేశ్వరుడి కళ్యాణం

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

వేలాది మందితో కిటకిటలాడిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం తలమడుగు మండల కేంద్రంలో గల అతి పురాతనమైన దేవాలయాలలో ఒకటి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడాదిలాగా ఈ సంవత్సరం కూడా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, సర్వంగా సుందరంగా ఆలయాన్ని ఆలయ చుట్టుపక్కల తీర్చిదిద్ది ఆలయానికి రంగురంగుల కాంతి వెలుగులతో స్వామివారి ఆలయం భక్తులకు కనువిందు పరిచింది. భక్తి శ్రద్ధలతో వేలాది మంది భక్తులు భక్తి ప్రపత్తులతో వేడుకున్నారు. గత మూడు రోజుల నుంచి ఆలయంలో వేద పండితుల నడుమ, మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు స్వామి వారికి నిర్వహించి ముందుగా, గరుడ కళ్యాణం, పుణ్యవచనం, హారతి రెండవ రోజు యజ్ఞం, మహిళల ఆధ్వర్యంలో భర్తలు వారి కుటుంబం పిల్లాపాపలు సంతోషంగా కలకలాడుతూ ఉండాలని పుణ్యవ్రతాలు చేశారు. స్వామి వారిని ఉయ్యాల సేవ చేశారు. పల్లకి శోభాయాత్ర చేపట్టారు. చివరి రోజు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో స్వామి వారిని భక్తులు జాతరకు వచ్చి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో శ్రీవారి రథోత్సవం శోభాయాత్ర నిర్వహించారు. అనేక మంది హాజరై స్వామి వారి పాటలకు చిన్నారులు మహిళలు, పెద్దలు నృత్యాలు చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగింపు పలికారు. వెంకటేశ్వరుడి కళ్యాణాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలనుంచే కాకుండా పక్కన ఉన్న మహారాష్ట్ర నుండి కూడా అనేక మంది భక్తులు హాజరయ్యారు. కొంతమంది భక్తులు వెంకటేశ్వరుడి 11 రోజుల దీక్షను చేపట్టి భక్తిశ్రద్ధలతో ఆలయ బ్రహ్మోత్సవాల్లో సేవా కార్యక్రమాలు చేశారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించగా గెలుపొందిన టీములకు బహుమతులను అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు



అధికారులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. నల్ల స్వందన రెడ్డి, స్వరూప్ రెడ్డి, పొద్దుటూరి మౌనిక రెడ్డి, హరినివాస్ రెడ్డి బ్రహ్మోత్సవానికి వచ్చిన వేలాది మంది భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ చంటి, ఉపసర్పంచ్ వీడీసీ చైర్మన్ రవిందర్, గ్రామ పెద్దలు, సంజీవరెడ్డి కిష్టారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి శ్రీకాంత్, పద్మాకర్ రెడ్డి, అభిరామ్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, వినాయక్ రెడ్డి, వెంకటేష్, సంతోష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# బెల్లంపల్లిలోమిస్టర్ ఐరన్ మ్యాన్ గోడప్రతుల విడుదల

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి స్పైజిమ్ ఆధ్వర్యంలో ఈ నెల 26న బెల్లంపల్లి ఎఎంసి మైదానంలో నిర్వహించనున్న తెలంగాణా బాడీ బిల్డింగ్ పోటీలకు (మిస్టర్ ఐరన్ మ్యాన్-2023) సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆదివారం రోజు స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి.ఐ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఐరన్ మ్యాన్ టైటిల్‌తో పాటు మిస్టర్ ఆదిలాబాద్ జిల్లా టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిస్టర్ ఐరన్ మ్యాన్‌కు 50 వేలు, మిస్టర్ ఆదిలాబాద్‌కు 15వేలు అందజేయడంతో పాటు మొదటి గోల్డుకు 5వేలు, మూడవ బ్రాంజ్‌కు 3వేల రూపాయాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఎం సంతోష్, మంచిర్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి గడప రాకేష్, బెల్లంపల్లి కార్యదర్శి పన్నాల సదానందం, జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి టి. రాజన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేవెళ్లి విజయ్ కుమార్, స్పైజిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు కొడిపెల్లి గిరి ప్రసాద్, ఉస్మాన్, మొబిన్,కృష్ణస్వామి, గుండం లక్ష్మణ్, ఆకుల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని రోడ్డు నిర్మాణం... తప్పు ఎవరిది?

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పుర పరిధిలోని సూపర్ బజార్ ఏరియా నుండి చెక్ పోస్ట్‌కి వెళ్లే దారిలో ఉన్న సిసి రోడ్డు నిర్మాణం జరిగిన నెల రోజులకే అధ్వాన్నంగా తయారయ్యింది. నాణ్యత లేని నిర్మాణమే దీనికి కారణంగా ప్రజలు భావిస్తున్నారు. ఇది ఖచ్చితంగా కాంట్రాక్ట్ నిర్లక్ష్యం అని, నిత్యం ఈ రోడ్డు పైన మోటార్ వాహనాలు, ఆటోలు, స్కూల్ బస్సులు వందలాది మంది విద్యార్థులు, కార్మికులు రాకపోకలు కొనసాగిస్తారు. వాహనాల వెళ్లే సమయంలో వచ్చే దుమ్ము, ధూళితో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇదే పరిస్థితి ఉంటే కొన్ని రోజులు గడిచాక రోజు అదే రహదారిలో పాఠశాలకు వెళ్లే తమ బిడ్డలు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# బంగల్‌పేట్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం

**- మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్‌లో గల ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నిధులు కేటాయిస్తామని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం రోజు ఆయన ముదిరాజ్ సంఘ భవనాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి విషయాలపై సంఘ సభ్యులతో చర్చించారు. ముందుగా చైర్మెన్‌కు ముదిరాజ్ సంఘ సభ్యులు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ భవన అభివృద్ధికి మంత్రి సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు. మంత్రి సహకారంతోనే ఇప్పటి వరకు ఆయా సంఘాల నూతన భవన నిర్మాణాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మెన్‌గా బండప్రకాష్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా చైర్మెన్ సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగల్‌పేట్ కౌన్సిలర్ బిట్లింగు నవీన్, బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ చైర్మెన్ కొడుకల గంగాధర్, మార్కెట్ కమిటి చైర్మెన్ రమణ, కోఆప్షన్ మెంబర్ గోవర్ధన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్దగొండ విజయ్, సంఘం సభ్యులు నర్సయ్య, పాతర్ల వెంకటి, సొప్పరి ఆనంద్, మందుల భీమేష్, మహేష్, రమణ, నరేష్, సుంకరి ఆనంద్, పరమేశ్వర్, రాములు, నరహరి, గండేశ్వర్, రాజశేఖర్, సతీష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ సెగ్మెంట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులను ఆయన కలిశారు. ముధోల్‌లో మినీ స్టేడియం, పల్లె దవాఖానాతో పాటు వివిధ అభివృద్ధి పనులకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. భైంసాలో అర్బన్ పార్కు ఏర్పాటుకు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తట్టుకునేందుకు ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. భైంసాటౌన్ కూడా వేగంగా విస్తరిస్తున్నందున శివారు కాలనీల అభివృద్ధికి



కృషిచేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం నుంచి సానుకూలంగా స్పందన వచ్చిందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తెలిపారు.

## వైభవోపేతంగా గుట్ట గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

**- భారీగా హాజరైన భక్తులు**

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్‌లోని గుట్ట గణపతి దేవాలయంలో విగ్రహ స్థిర ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గుట్ట గణపతి దేవాలయ మంత్ర విగ్రహ స్థిర ప్రతిష్ఠాపన జరిగింది. ముందుగా స్థాపిత దేవారాధన, బలిహరణం, ప్రోక్షణ, మహత్ ఆశీర్వచనం, పూజలు నిర్వహించారు.బ్రహ్మేశ్వర పరివార్ ఆధ్వర్యంలో నిర్మించిన గుట్ట గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు హారతులతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, బీజేపీ నియోజకవర్గ నాయకులు రామారావు పటేల్‌తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీసీ సంఘ సభ్యులు పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. వేద పండితుల మంత్రోశ్ఛరణల మధ్య గట్టుగణపతి ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తరోడాలో బోనాల పండుగ ఉత్సవాలు

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ మండలంలోని తరోడా గ్రామంలో ఆదివారం రోజున బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. భాజా భజంత్రీల మధ్య మహిళలు బోనాలతో ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా తరలివెళ్లి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. మహిళలు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో బోనాల పండుగ సందడి నెలకొంది.

## ఉచిత కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో గ్రూప్-2,4 అభ్యర్థుల కోసం కొరికి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కోచింగ్ సెంటర్‌ను జిల్లాలోని ముదిరాజ్ బంధువుల తోపాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని కొరివి కృష్ణ స్వామి సేవా సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ సరెందర్ శివయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిక్కాల దత్తు, కళాల శ్రీనివాస్‌తోపాటు ఇతర కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా ఫ్రీ కోచింగ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సరెందర్ శివయ్య మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, రచయిత, జర్నలిస్టు అయిన హైదరాబాద్ మొదటి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ పేరుమీద నెలకొల్పబడిన సేవాసమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ముదిరాజ్‌తోపాటు బీసీ వర్గాల్లో పేదరికంలో ఉండి చదువులో రాణిస్తున్న మేధావుల కోసం వైఎంసిఏలో ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే ఉచిత కోచింగ్ తరగతులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు మేకల అశోక్, కోశాధికారి అంజికుమార్, బండి సత్యనారాయణ, నవీన్ యాదవ్, మంద శ్రీనివాస్, కృష్ణ, కిషన్, జక్కుల శ్రీనివాస్, నూతంకి సత్యనారాయణ, ప్రభాకర్ స్వామి, ప్రతాప్‌తో పాటు పలువురు మహిళలు, నాయకురాలు బియ్యాల అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## చించోలి(బి) గ్రామ వైకుంఠదామంలో శివుని విగ్రహ ప్రతిష్ఠాపన

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కేంద్రంలోని చించోలి(బి) గ్రామ వైకుంఠదామంలో ఉంగరం చిట్టి సభ్యుల సహకారంతో మహాశివుని విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం జరిగింది. ఈ పుణ్యకార్యానికి సహకారం అందించిన సభ్యులు నాగన్న, శంకర్, వెంకటరమణ, గంగాదర్, ఊషన్న, చిన్నయ్య, భూమారెడ్డి, రమేష, గంగారాం, ప్రత్యగాత్మ, నరేష్, రవి, రమేష్‌లకు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల లక్ష్మి రమేష్, రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంశంకర్‌రెడ్డి, విడిసి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భైంసా పట్టణంలో ఆదివారం రోజు కుటుంబ కలహాలతో వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భైంసా పట్టణంలోని నర్సింహనగర్‌కు చెందిన ఈరేవార్ దీప(22) వివాహిత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా, భర్త సాయి తీవ్ర మనస్థాపంలో విద్యుత్ ట్రాన్స్ పార్మర్‌ను ముట్టుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సాయికి గత ఏడాది దీపాతో వివాహం జరిగింది. గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చి గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం ఉదయం కూడా ఇంట్లో గొడవలు జరుగగా క్షణికావేశానికి లోనైన దీప ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకుందని మనస్థాపం చెందిన సాయి కుభీర్ క్రాస్‌రోడ్డులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ముట్టుకుని తీవ్రంగా గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ప్రస్తుతం స్థాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. దీప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

## అడెల్లి పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయానికి భక్తులు ఆదివారం రోజు పోటెత్తారు. ముందుగా అడెల్లికి వచ్చిన భక్తులు కోనేరు నీటితో స్నానమాచరించి బోనాలు వండి పోచమ్మ అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. పోచమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లా నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. అరుణమాత, యావత్‌మాల్ మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తురాలు బోనాలతో ఆకట్టుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ఏఎస్సై వసంత్‌లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణరావు, రికార్డ్ అసిస్టెంట్ సోని, నర్సయ్య, గంగాధర్, రాకేష్, శంకర్ ఉన్నారు.

# చెత్తపై సమరం

మొదటి పేజీ తరువాయి...

ఇలా ప్రతి రోజు తరలించడం వలన డంపింగ్ యార్డు యందు పేరుకపోయిన చెత్త నల్లగుట్ట వద్ద దాదాపు 64 వేల మెట్రిక్ టన్నుల చెత్త, నర్సింగాపూర్ డంపింగ్ యార్డు వద్ద 54 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉంటుందని అంచనా. ఇది ఇలా పేరుకుపోవడానికి గల కారణం పట్టణంలోని ప్రతి ఇంటి వద్ద నుండి వచ్చే చెత్తను తడిచెత్త, పొడి చెత్తగా వేరు చేయకపోవడం. దీని వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి వ్యాధులు ప్రభలె అవకాశాలు చాలా వరకు ఉంటాయి. ప్రస్తుతానికి డంపింగ్ యార్డుల యందు పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక నుండి గృహిణీలు అందరు తప్పకుండా ప్రతి ఇంటి నుండి వెలువడే చెత్నఉ తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం ద్వారా తడిచెత్తను ఎరువుగాను, పొడి చెత్తను రీ సైకిలింగ్‌నకు పంపడం ద్వారా డంపింగ్ యార్డుల వద్ద చెత్త అనేది పేరుకపోవడం జరుగదు. పట్టణ పరిశుభ్రత అనేది అందరి భాద్యత అని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే జగిత్యాల పట్టణంను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడం సాధ్యమవుతుందని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణ ప్రగతి నిధులతో పారిశుద్ధ్య కార్యక్రమాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి వాహనాలు కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు పట్టణాన్ని పరిశుధ్య పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నామన్నారు. అంతే కాకుండా పట్టణం పరిశుభ్రంగా ఉంచుటకు చర్యలు గైకొంటున్నామని తెలియజేశారు. పొడి చెత్త వేరు చేయుటకు షెడ్‌ను నిర్మించి మహిళ సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అది విజయవంతంగా నడుస్తుందని ఎరువు తయారు చేయు కేంద్రములకి రిసోర్స్ పర్సన్‌లు తీసుకెళ్లి తడిచెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వడం వాహనాలు ద్వారా రవాణా చేసి ఎరువు తయారు కేంద్రానికి తరలించి శాస్త్రీయ పద్ధతి ద్వారా ఎరువు తయారు చేసి హరితహారం మొక్కలకు వినియోగించుకోగలమని రిసోర్స్ పర్సన్‌లు తమ తమ వార్డులలో మహిళ




సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి తడిచెత్త, పొడిచెత్త వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడానికి వారిని ప్రోత్సహించాలని సూచనలు జారీ చేశారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, శాసన సభ్యులు డా. ఎం. సంజయ్‌కుమార్ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో తడిచెత్తతో ఎరువు తయారు చేసి విక్రయిస్తామని తద్వారా మున్సిపల్‌కి ఆదాయం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ బి. నరేష్, వార్డు కౌన్సిలర్లు బోడ్ల జగదీష్, పంబాల రాము, కూతురు రాజేష్, నాయకులు కొండ్ర జగన్, బండారి నరేంధర్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్, రాము తదితరులు ఉన్నారు.



# సిఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర విప్‌గా నియమించిన తెలంగాణ సిఎం కేసీఆర్ కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సిఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించిన సిఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదే విధంగా తన నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ ను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.





## మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన

# రామగుండం సిపి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్క అందజేశారు. మంత్రి వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తదితరులున్నారు.

# ఐఏఎస్ పదోన్నతి పొందిన అరుణశ్రీని సన్మానించిన సీనియర్ సిటిజన్స్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాకు చెందిన, గతంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన జె. అరుణశ్రీ ఐఎఎస్ పదోన్నతి పొందిన సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో అరుణశ్రీని సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ కలిసి ఆమె జిల్లాలో డిఆర్‌డిఓగా జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా, జిల్లా రెవెన్యూ అధికారిగా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు)గా జిల్లా ప్రజలకు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. తమ జిల్లాకు చెందిన ఆదర్శ ఉన్నత అదికారిణి అరుణశ్రీ ఐఎఎస్ పదోన్నతి పొందడం జిల్లా ప్రజలకు గర్వించదగ్గ విషయమని హరి అశోక్‌కుమార్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షుడు పి.సి హన్మంతరెడ్డి, ఉపాధ్యాక్షుడు ఎండి. యాకూబ్,



వి. ప్రకాష్, సత్యనారాయణ, పురుషోత్తమరావు, సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు విచ్చేయండి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 18న జరిగే మహాశివరాత్రి జాతరకు విచ్చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆహ్వానించారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు శాలువా కప్పి రాజన్న తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వానపత్రిక అందించి జాతరకు విచ్చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శివరాత్రి జాతర ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, వేద పండితులు పాల్గొన్నారు.

# జాతరకు రావాలని మంత్రులకు ఆహ్వానం





**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతరకు విచ్చేయాలని రాష్ట్ర మంత్రులను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆహ్వానించారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, షెడ్యూల్ కులాలశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

# రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంకు చెందిన పిఎంపి శంకర్ కూతురు వివాహం ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్‌లో జరగగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, నాయకులు రవీందర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, బొట్ల ప్రసాద్, శ్రావణ్ రెడ్డి, ఎంపిటిసి రాచర్ల రమేష్, గుండేటి గంగారంతో పాటు పలువురు బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

